01ATP21F_01ATP21F.qxd 21-09-2023 PM 11:05 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 22 సెప్టెంబర్ 2023 పేజీలు : 04

అనంతలో భారీ శాంతి ర్యాలీ

- చంద్రబాబు అరెస్టుకు నిరసనగా వందలాది మంది కదిలి వచ్చిన అభిమానులు
- కదం తొక్కిన టీడీపీ, జనసేన సిపిఐ కార్యకర్తలు
- ప్రభాకర్ చౌదరి ఆధ్వర్యంలో ర్యాలీ

అనంతపురం నగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న టీడీపీ, జనసేన కార్యకర్తలు, అభిమానులు

అనంతపురం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త బ్యూరో

టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టుకు నిరసనగా అనంతపురం నగరంలోని ప్రధానవీధుల్లో వందలాది మందితో భారీ శాంతి ర్యాలీ నిర్వహించారు. టిడిపి అనంతపురం నియోజకవర్గ ఇన్‌చార్జ్ వైకుంఠం ప్రభాకర్‌చౌదరి నేతృత్వంలో టీడీపీ, జనసేన, సిపిఐ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున నిరసన ర్యాలీలో పాల్గొన్నారు. సప్తగిరి సర్కిల్‌లో ప్రారంభమైన శాంతి ర్యాలీ నగరంలోని ప్రధాన వీధుల్లో నిర్వహించారు. కొందరు నాయకులను ముందస్తుగా అరెస్టులు చేసి శాంతి ర్యాలీలో పాల్గొనకుండా చేశారని, నిరసన ప్రదక్షిణ ఎక్కడికక్కడ పోలీసులు అడ్డుకున్నారని ఆందోళన కారులు ఆక్రోశం వెల్లగక్కారు. సైకో జగన్ పోవాలి గద్దె దిగాలి, చంద్రబాబు అరెస్టు నుంచి విడుదల కావాలి, ప్రభుత్వం కక్షసాధింపు చర్యలు మానుకోవాలని తదితర డిమాండ్లతో ఆందోళన కారులు నినాదాలు చేశారు. చేతుల్లో ప్లకార్డులు ఆందోళన కారులు ర్యాలీలో పాల్గొన్నారు. ప్రభాకర్‌చౌదరి ఆధ్వర్యంలో జరిగిన ఈ శాంతి ర్యాలీ కార్యక్రమంలో టిడిపి నాయకులు సరిపూటి సూర్యనారాయణ, బాంబెడయింగ్ నాగన్న, తలారి ఆదినారాయణ, సరిపూటి రమణ, శివబాల, విజయశ్రీరెడ్డి తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున శాంతి ర్యాలీలో పాల్గొన్నారు. సిపిఐ నేతలు జగదీష్, జాఫర్, మల్లికార్జున, జనేన నేతలు టిసి వరుణ్, రవికుమార్, పగిడ్యాల శ్రీలత తదితరులు పాల్గొన్నారు. టీడీపీతోపాటు జనసేన మహిళా కార్యకర్తలు కూడా ఈ ర్యాలీలో ఎక్కువగా పాల్గొనడం విశేషం.తెలుగుదేశం పార్టీ తరుపున అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో వివిధ డివిజన్లకు చెందిన టిడిపి నాయకులు ఈ ర్యాలీలో పాల్గొని తమ నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా టిడిపి అర్బన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి మాట్లాడుతూ.. తమ నేత చంద్రబాబునాయుడుపై అక్రమ కేసులు పెట్టి వైసీపీ ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ నిధుల విషయంలో వైసీపీ ప్రభుత్వం కావాలనే తమ నేత చంద్రబాబునాయుడుపై నిందలు వేస్తున్నారన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కక్షసాధింపు చర్యలతో తమ నేతను ఏ విధంగా ఇబ్బందులకు గురి చేస్తున్నది రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారన్నారు. అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడంలో చంద్రబాబునాయుడు రోల్‌మోడల్‌గా పేరు తెచ్చుకున్నాడని ఆయన పేర్కొన్నారు. తమ నేత చంద్రబాబునాయుడుపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ శాంతియుతంగా ఆందోళన చేస్తుంటే పోలీసులు అడ్డుకోవడం ఏంటని ఆయన ప్రశ్నించారు. రాబోయే రోజుల్లో ప్రతిపక్ష పార్టీలతో కలిసి ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

రీ సర్వే లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, జాయింట్ కలెక్టర్

అనంతపురం కలెక్టరేట్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, తదితరులు పాల్గొన్నారు. వీడియోకాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడారు. జిల్లాలో రీ సర్వే లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూరక్ష పథకం కింద రీసర్వే ప్రక్రియను వేగవంతంగా చేపట్టాలన్నారు. జిల్లాలో రీ సర్వేలో భాగంగా మొదటి విడతలో 43 గ్రామాల్లో స్టోన్ ప్లాంటేషన్ పూర్తికాగా, రెండవ విడతలో 40 గ్రామాల్లో గ్రౌండ్ టు థింగ్, ఇతర ప్రక్రియలు పూర్తికాగా గురువారంతో స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియ కూడా పూర్తి కావడం జరిగిందన్నారు. ఇప్పటికే మూడవ విడతలో రీసర్వే ప్రక్రియ మొదలు కాగా, జిల్లాలో ఎంపిక చేసిన గ్రామాల్లో వేగంగా రీసర్వే యాక్టివిటీలను చేపట్టి సకాలంలో లక్ష్యాలను పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ వున్న భూ హక్కు పత్రాల పంపిణీకి చర్యలు తీసుకోవాలన్నారు. మ్యుటేషన్ దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఎలాంటి పెండింగ్ లేకుండా నాణ్యతగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సిసిఎల్ఎ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.సాయిప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా భూ హక్కు పత్రాల పంపిణీకి సంబంధించి ప్రత్యేక దృష్టి సారించిందని శనివారం నాటికి ఫేస్-2 కింద పెండింగ్‌లో వున్న భూ హక్కు పత్రాలు పంపిణీ చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. డిసెంబర్ 31వతేదీ నాటికి పూర్తి చేసి సరిహద్దు రాళ్లు ఏర్పాటు చేసి భూ హక్కు పత్రాలను కూడా పంపిణీ చేసి స్పెషల్ ఆర్ఒఆర్ పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్వే ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి రూప్లానాయక్, తహశీల్దార్ వాణిశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న భూహక్కు పత్రాలు పంపిణీ పూర్తి చేస్తాం

- జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్, ఇన్‌చార్జ్ సంయుక్త కలెక్టర్‌లు

శ్రీసత్యసాయి జిల్లా, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త ప్రతినిధి:

శ్రీసత్యసాయి జిల్లా నందు ఫేస్-2 క్రింద పెండింగ్‌లో ఉన్న భూ హక్కు పత్రాలను శనివారం నాటికి పంపిణీని పూర్తి చేస్తామని, శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు రాస్ట్ర భూ పరిపాలన ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్‌కు వివరించారు. గురువారం విజయవాడ సిసిఎల్ఎ కార్యాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో రీ సర్వేకి సంబంధించి అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా భూపరిపాలన కార్యదర్శి జి.సాయిప్రసాద్ సమీక్షించారు. ఈ సమీక్షా సమావేశంలో పుట్టపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఇన్‌చార్జ్ సంయుక్త కలెక్టర్ కార్తీకి, డిఆర్ఓ కొండయ్య, సర్వే అధికారి రామకృష్ణ, జిల్లా రెవెన్యూ, సర్వే అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహార్ రెడ్డితో...

మనబడి నాడు-నేడు, హౌసింగ్, జగనన్న ఆరోగ్య సురక్ష, డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ, స్త్రీశిశుసంక్షేమ శాఖ, వ్యవసాయం, తదితర అంశాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహార్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించి వీడియో కాన్ఫరెన్స్ సమీక్షా సమావేశం నందు శ్రీ సత్యసాయిజిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఇన్‌చార్జ్ సంయుక్త కలెక్టర్ కార్తీక్, జిల్లా వైద్యాధికారి డా.ఎస్.వి.కృష్ణారెడ్డి, ఎస్‌సిపిఆర్ గోపాల్ రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ రషీద్‌ఖాన్, వ్యవసాయ అధికారి సుబ్బారావు, ఐసిడిఎస్ పిడి లలితకుమారి, సిపిఓ విజయ్‌కుమార్, ఇతర శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శాంతియుత నిమజ్జనానికి సహకరించండి

-శాంతి కమిటీ సమావేశంలో ఎస్‌పి మాధవరెడ్డి

హిందూపురం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

ఈ నెల 24న హిందూపురంలో గణేష్ విగ్రహాల నిమజ్జనోత్సవం ఉన్నందున కార్యక్రమం ప్రశాంతంగా జరిగేందుకు అందరూ సహకరించాలని జిల్లా ఎస్‌పి మాధవరెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక ఒన్‌టౌన్ పోలీసుస్టేషన్ ఆవరణలో గురువారం శాంతి కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. డిఎస్‌పి కన్జక్షన్ నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో గణేష్ మండపాల నిర్వహణ కమిటీ ప్రతినిధులు వైటిపి శ్రీనివాసులు, మున్సిపల్‌మాజీచైర్మన్ విద్యాసాగర్, బిజెపి రమేష్‌రెడ్డి, రాయల్‌గోపాల్, తదితరులు మాట్లాడారు. 20 అడుగుల కన్నా ఎత్తున్న విగ్రహాలు ఈ ఏడాది దాదాపు 40 వరకు ఏర్పాటు చేసినందున నిమజ్జనం రోజు జరిగే శోభాయాత్రకు అనువుగా వుండేలా రోడ్లను మరమ్మతు చేయడం, చెట్ల కొమ్మలను, విద్యుత్ తీగలను తొలగించడం మొదలగు వాటిని అధికారులు చేపట్టాలని కోరారు. ఎప్పటిలానే ఈ ఏడాది కూడా శాంతియుతంగా నిమజ్జనం జరుగుతుందన్నారు. ముస్లిం మత పెద్దలు జామియా మసీదు కమిటీ అధ్యక్షులు ఆడిటర్ నూరుల్లాఖాన్, ఖలీముల్లా మాట్లాడుతూ హిందూ సోదరుల పండుగ అంటే మాకు కూడా ఎంతో సంతోషమని, తమ పూర్తి సహకారం అందిస్తామని హామి ఇచ్చారు. ఎస్‌పి మాట్లాడుతూ నిర్ణయించిన రోజు అన్ని విగ్రహాలు నిమజ్జనం జరిగేలా ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులను కోరారు. మసీదుల ముందు ఊరేగింపు పోయే సమయంలో మ్యూజిక్ సిస్టం నిలిపివేయాలన్నారు. మద్యం సేవించకుండా శాంతియుతంగా సంతోషంగా పండుగ జరుపుకోవాలని అప్పుడే దేవుడు కూడా సంతోషిస్తారన్నారు. పలు అంశాలపై ఉత్సవ కమిటీ ప్రతినిధులు, అధికారులు చర్చించారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పి జిల్లా గౌరవాధ్యక్షులు చారుకీర్తి, మున్సిపల్‌వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి, జెబీవుల్లా, మాజీ ఎమ్మెల్యే గని, విద్యుత్‌శాఖ ఇఇ భూపతి, మున్సిపల్ కమీషనర్ ప్రమోద్‌కుమార్, తహశీల్దార్ సుల్తానా, ఫైర్ ఆఫీసర్ ప్రభాకర్, మున్సిపల్ కౌన్సిలర్లు, సిఐలు శ్రీనివాస్, ఈరన్న, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

సంభ్రమాశ్చర్యం.. గణేష్ నిమజ్జనం...

-విశిష్ట రూపాల్లో వినాయకుని దర్శనం -మార్మోగిన సాయి గణపతి నామం...

పుట్టపర్తి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

భగవాన్ సత్యసాయి బాబా సన్నిధిలో పుట్టపర్తి గణేష్ విమజ్జన కార్యక్రమం భక్తులను సంభ్రమాశ్చర్యాలకు గురి చేసింది. గురువారం నాడు సాయి విద్యార్థులు, వివిధ వర్గాల ట్రస్ట్ పరివారం ఆనంద డోలికల్లో తెలియాడింది. ప్రధానంగా సత్యసాయి మాతృమూర్తి ఈశ్వరమ్మ పాఠశాల, ప్రైమరీ, ఉన్నత పాఠశాలలు, కళాశాలలు, విద్య, వైద్యాలయాలు, అన్ని వర్గాల ట్రస్ట్ అనుబంధ బృందాలు నిమజ్జనం వడేకల్లో పాల్గొన్నారు. పార్వతి పరమేశ్వర తనయుడు కైలాస గణపతి, చంద్రయాన్-3, ఆర్బిట్ గణపతి, డ్రాగన్ చెంతన గణపతి, రోబోట్ సాంకేతిక గణపతి, ఉద్యానవనం గణపతి,ఎటర్నల్ మ్యూజియం గణపతి, ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ గణపతి, కేదార్‌నాథ్ గణపతి, వంటి విభిన్న ఆకృతులతో వినాయకుడిని సాయి విద్యార్థులు, సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ పరివారం రూపొందించారు. పురవీధుల్లో ఊరేగిస్తూ ప్రశాంతి నిలయానికి తీసుకువచ్చారు. భగవాన్ సత్యసాయి బాబా మహాసమాధి వద్ద సాయికుల్వంత్ సభా మందిరంలో వాటిని భక్తుల నడుమ ప్రదర్శనకు ఉంచారు. భగవాన్ సత్యసాయి బాబా అధిముఖ నాయకుడు వినాయకుని అనుగ్రహా శీస్సులు కోరుతూవేడుకున్నారు. ఆధ్యాత్మిక, సాంస్కృతిక నృత్యప్రదర్శనలతో అశేష భక్తజనాన్ని విశేషంగా ఆకట్టుకుంటూ...మైమరపింపచేశారు. అనంరతం గణపతి బప్పా మోరియా అంటూనిమజ్జనం నిర్వహించారు.

వివిధ రూపాల్లోని వినాయకుని నిమజ్జన దృశ్యాలు

ఏ తప్పు చేయని చంద్రబాబు...

- జగన్ వికృత చేష్టల వల్లె జైలుపాలు - ఈ పాపం ఊరికే పోదు...
- మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి - ముస్లిం మైనారిటీలతో ప్రత్యేక ప్రార్థనలు

ముస్లిం మైనారిటీల ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

పుట్టపర్తిటౌన్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

ఏ తప్పు చేయని మచ్చలేని చంద్రుడు నారా చంద్రబాబు నాయుడని, అలాంటి మహోన్నత వ్యక్తిపై లేనిపోనికేసులు బనాయించి కటకటాల పాలు చేస్తున్నారంటూ మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి దుయ్యబట్టారు. గురువారం 9వ రోజు రిలేనిరాహార దీక్షల్లో ముస్లిం మైనారిటీ సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పల్లె రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం పల్లె మాట్లాడుతూ, దేశంలోని అన్ని పార్టీల అధినేతలు చంద్రబాబు నాయుడు ఏ తప్పు చేయలేదని ముక్తకంఠంతో ఖండిస్తున్నారన్నారు. అయితే జగన్ వికృత చేష్టలతో ఆయనను జైలు నందు మగ్గే విధంగా చేస్తున్నాడని, ఈ పాపం ఊరికే పోదన్నారు. పుట్టపర్తి నియోజకవర్గ తెదేపా పరిశీలకుడు బచ్చల పుల్లయ్య మాట్లాడుతూ, వైసిపి ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని, అందుకే ఇలాంటి నియంతృత్వ ధోరణులకు శ్రీకారం చుట్టారని, ఇలాంటి కార్యకలాపాల వల్లతెదేపా అధికారంలోకి రాకుండా అడ్డుకోలేరన్నారు. ఈ విషయం ఇప్పటికే వారికి అర్థమైనా అధికార మదంతో కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని, తెదేపా నాయకులను జైళ్ళకు పంపించడం ద్వారా భయభ్రాంతులకు గురి చేసి ఎన్నికలకు వెళ్ళాలని చూస్తున్నారన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో వైసిపికి తగిన బుద్ధి చెబుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాగా, 9వ రోజు రిలే దీక్షల యందు ముస్లిం మైనారిటీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని చంద్రబాబు త్వరగా విడుదల కావాలని, 2024 ఎన్నికల్లో తెదేపా అధికారం చేపట్టాలంటూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెదేపా మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ రఫి, శ్రీసత్యసాయి జిల్లా బోయ సాధికారత కమిటీ అధ్యక్షులు, పుట్టపర్తి టౌన్ కన్వీనర్ రామాంజినేయులు,తెదేపా నాయకులు కె.విజయ్‌కుమార్, అడపాల రామకృష్ణ, బొమ్మయ్య, కాలేనాయక్, యశోదమ్మ, కొండకమర్ల డా.జాకీర్, సయ్యద్ బాషా, బడిశం రామాంజినేయులు, టైలర్ నిజాం వలి, యాసిన్‌కుళ్ళాయప్ప, పెద్దన్న, నరసింహులు, ఏయిర్‌పోర్టు చంద్రాయుడు, వాజిద్, మనోహర్ మాల, ఆంబులెన్స్ రమేష్, డ్రైవర్ శంకర్, చెన్నకృష్ణమ్మ, బత్తిన నాగమణి, ఎల్లమ్మ, సలాంఖాన్, రాజప్ప, పేయింటర్ గంగాద్రి, మల్లకాలువ వెంకటేష్, జయమ్మ, ఒడిసి ఇర్షాద్, తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వేధింపుల కేసులో 5 సంవత్సరాల జైలు శిక్ష

పుట్టపర్తి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

కట్టుకున్న భర్త అక్రమసబంధం కలిగి ఉన్నాడన్న అనుమానంతో వేధింపులకు గురి చేసి ఒక వ్యక్తి ఆత్మహత్యకు కారణమైన ఒక మహిళకు 5 సంవత్సరాల జైలు శిక్ష, రూ.1000ల జరిమాన విధిస్తూ అనంతపురం 4త్ ఎడిజె కోర్టు జడ్జి ఎం.శోభారాణి తీర్పునిచ్చారు.

శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి కార్యాలయం అధికార వర్గాలు విడుదల చేసిన ప్రకటన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి, పెనుకొండ డిఎస్‌పి జి.హుసేన్‌పీరా పర్యవేక్షణలో ఈ కేసును సాక్ష్యాధారాలతోనిరూపించడం జరిగిందన్నారు. వివరాల ప్రకారం గోరంట్ల మండలం గుమ్మయ్యగారిపల్లి గ్రామానికి చెందిన వడ్డె శంకర భార్య, ముద్దాయి ప్రమీలమ్మ తన భర్త శంకర్‌పై పోతి చాకలి ప్రసాద్ యొక్క అక్క చాకలి అనితతో అక్రమ సంబంధం ఉందన్న అనుమానంతో తరచూ గొడవ పడుతూ అనవసరంగా తిడుతుండేదని, ఆమె వేధింపులు తాళలేక చాకలి ప్రసాద్ అతని తల్లి చాకలి శివమ్మతో పాటు వారు మడకశిర వెళ్ళిపోయారి, కానీ జీవనోపాధి నిమిత్తం గోరంట్ల టౌన్‌లోని విజేత ఫోటో స్టూడియో నందు పని చేసుకుంటూ జీవనం సాగిస్తుండగా, 2016, నవంబర్ 24వ తేదిన ప్రమీలమ్మ ప్రసాద్ పని చేస్తున్న ఫోటో స్టూడియోకు వెళ్ళి అనవసరంగా తిట్టడంతో ఆమె వేధింపులు భరించలేక అతని విషపుగుళికలు మింగి అదేరోజు ఆత్మహత్య చేసుకొని చనిపోయిడన్నారు. దీంతో 2016 నవంబర్ 25వ తేదిన ప్రసాద్ తల్లి చాకలి శివమ్మ ఫిర్యాదు మేరకు గోరంట్ల పోలీస్ స్టేసన్ సబ్ ఇన్‌స్పెక్టర్ బి.వెంకటేశ్వర్లు, క్రైం నెంబర్ 152/2016 అండర్ సెక్షన్ 306 ఐపిఎస్ క్రింద కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు చేసి ముద్దాయిని అరెస్ట్ చేసి, చార్జ్‌షీట్ దాఖలు చేయడం జరిగిందన్నారు. తదుపరి కేసు విచారణలో భాగంగా గోరంట్ల సబ్ ఇన్‌స్పెక్టర్ ఎం.సుబ్బరాయుడు ఆధ్వర్యంలో గోరంట్ల పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ వివి.నాయక్‌సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టగా అనంతపురం 4త్ ఎడిజె కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సృజన వాదనలు వినిపించగా, జడ్జి శోభారాణి ముద్దాయి ప్రమీలమ్మకు శిక్షణ విధించినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా గోరంట్ల పోలీస్ ఇన్‌స్పెక్టర్ సుబ్బరాయుడు, కోర్టు కానిస్టేబుల్‌ను ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

వైసిపి నాయకుల వెన్నులో వణుకు మొదలైంది
24 నుంచి అనంతకు వందేభారత్ రైలు సేవలు
ఆరోగ్యాంధ్రప్రదేశ్ సీఎం జగన్ సంకల్పం

4 ►

02ATP27_02ATP27.qxd 21-09-2023 PM 10:58 Page 1

ఉత్తమ పర్యాటక కేంద్రంగా లేపాక్షి ఎంపిక

లేపాక్షి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వెలసిన లేపాక్షి 2023 సంవత్సరానికి ఉత్తమ పర్యాటక గ్రామంగా ఎంపికైంది. దేశవ్యాప్తంగా 31 రాష్ట్రాలతో పాటు యూనియన్ టెరిటీల నుండి ఈ ఏడు 795 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో లేపాక్షి ఉత్తమ పర్యాటక గ్రామంగా ఎంపికైంది. గ్రామీణ పర్యాటక విలువలు అభ్యాసాల ఉత్తమ ప్రదర్శనను స్పష్టంగా ప్రదర్శించడంతో లేపాక్షి ఉత్తమ పర్యాటక కేంద్రంగా ఎంపికైనట్లు పర్యాటకశాఖ అధికారులు తెలిపారు. భారత ప్రభుత్వ పర్యాటక మంత్రిత్వశాఖ ఈ నెల 27న న్యూ ఢిల్లీలో అవార్డుల ప్రదర్శన నిర్వహిస్తోంది. ఆ ప్రదర్శనలో రాష్ట్ర పర్యాటక శాఖ అధికారులు కేంద్ర ప్రభుత్వ పర్యాటక శాఖ నుండి ఉత్తమ అవార్డులు అందుకోవడం జరుగుతుందని రాష్ట్ర పర్యాటక శాఖ అధికారులు పేర్కొన్నారు.

నేటి నుంచి చిరుధాన్యాలు పంపిణీ

ఆర్‌బికె విహెచ్ఏ మంజునాథ్

శెట్టూరు, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

మండలంలోని లక్ష్మంపల్లి గ్రామ పంచాయితీ ఆర్‌బికె సెంటర్‌లో గురువారం నుంచి రెండు రోజులపాటు రైతు భరోసా కేంద్రంలో చిరుధాన్యాలు ఉలవ, అలసంద, పెసర్లు పంపిణీ చేయడం జరుగుతుందని ఆర్‌బికె విహెచ్ఏ మంజునాథ్ తెలియజేశారు. కావున విత్తనాలు కావాల్సిన పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌కార్డు అప్లికేషన్ తీసుకొచ్చి తమ పేర్లు నమోదు చేసుకోవాల్సిందిగా ఆర్‌బికె విహెచ్ఏ తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులకు కేవలం రెండు రోజులు మాత్రమే ఇవ్వడం జరుగుతుందని దీనిని వినియోగించుకోవాలన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో వైద్య పరీక్షలు

ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 21 ప్రభాతవార్త,

మండలంలోని మామడూరులో హెల్త్‌సిబ్బంది,అంగన్‌వాడి కార్యకర్తలు ఇంటింటికి తిరిగి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రంలో భాగంగా ప్రజలకు వైద్యపరిక్షలుచేసి ఆరోగ్య పరిస్థితులను గురి ంచే కార్యక్రం నిర్వహించారు.పాలవెంకటాపురంలో ఎంపిడీఓ దాసానాయక్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేట్టిన కార్యక్రం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంను ప్రతి ఇంటికి తిరిగి ఆరోగ్య పరిక్షలు నిర్వహించడంలో అలసత్వం వహించకుండా చేయాలని అన్నారు.వాలెంటీర్లు ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గోనడంలేదని అలాంటి వారికి కలెక్టర్ అదేశాల మేరకు మెమోలు అందిస్తామని అన్నారు.

బాల్యవివాహాలను గ్రామస్థాయిలో అరికట్టండి - తహశీల్దార్

సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్

బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 21 ప్రభాతవార్త,

మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ బాలకిషన్ ,ఎంపిడీఓ దాసానాయక్, అంగన్‌వాడి సూపర్‌వైజర్‌లు,సీడిపీఓ,హెల్త్‌సిబ్బందితో బాల్యవివాహాల నిర్మూలనకు ప్రత్యేక కార్యక్రమంద్వారా బాల్యవివాహాలు అరికట్టే కార్యక్రమంలో సర్పంచ్ అధ్యక్షుడు తదితర అధికారులతో కమిటీ ఏర్పాటుచేసి బాల్య వివాహాలు జరగకుండా పిల్లల తల్లిదండ్రులకు అవగాహాన కార్యక్రమంద్వారా అవగాహన పెంచి బాల్యవివాహాలు చేస్తే చట్టపరమైన చర్యలు గురించి వివరించి బాల్యవివాహాలను అరికట్టాలని తెలిపారు.

గురజాడ అప్పారావు జయంతి వేడుకలు

గురజాడ అప్పారావు గురించి మాట్లాడుతున్న దృశ్యం

కళ్యాణదుర్గం టౌన్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

ప్రముఖ రచయిత, కవి, నవయుగ వైతాలికుడు గురజాడ అప్పారావు జయంతి, ఆయన సేవలు చిరస్మరణీయం అని రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత చల్లా కిషోర్ చౌదరి కళ్యాణదుర్గం నార్త్ జడ్పి హై స్కూల్ ఆవరణంలో హెడ్మిస్ట్రెస్ గాయత్రి భాయ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత చల్లా కిషోర్‌చౌదరి, విశ్రాంత ఆంగ్ల అధ్యాపకులు మల్లికార్జున, ఏపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్, జర్నలిస్టు సంఘ జిల్లా ఉపాధ్యక్షులు లింగప్రసాద్, తెలుగు పండితులు నున్న వెంకటేష్, రామచంద్రనాయక్, పిజికల్ డైరెక్టర్ కిరణ్‌చౌదరి, నాగరాజు, శివన్న తదితరులు పాల్గొని గురజాడ రచనలు మూఢ నమ్మకాలపై స్త్రీ విద్యా, సతీ సహగమనం, వితంతు వివాహంప్రోత్సాహం, బాల్య వివాహాలు, వ్యతిరేకం ఇలా ఆయన రచించిన దేశం అంటే మనుషుల్లో, దేశం అంటే మట్టికాదోయ్ అన్న దేశ భక్తి గీతాన్ని ఆలపించి శ్రద్ధాంజలి అర్పించారు.

జిపిఎస్‌ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం - ఎస్‌టియు

జిపిఎస్ విధానానికి వ్యతిరేకంగా ప్లకార్డులు చూపుతున్న ఎస్‌టియు నాయకులు

పుట్టపర్తిరూరల్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్నే అమలు చేయాలని, ప్రస్తుతం ఉన్న సిపిఎస్ స్థానంలో ప్రభుత్వం జిపిఎస్ అమలుకు ప్రయత్నించడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కౌన్సిలర్ కోనంకి చంద్రశేఖర్ తెలియజేశారు. పుట్టపర్తిలోని బృందావన్ హోటల్ నందు సమావేశమైన నాయకులు విలేకరులతో మాట్లాడుతూ, జిపిఎస్ విధానం సిపిఎస్ కంటే ప్రమాదకరమని, పాత పెన్షన్ విధానం తప్ప మరేది అంగీకరించే ప్రసక్తే లేదన్నారు. ఎన్నికలలో ఈ హామీ ఇచ్చి మరో ప్రమాదకరమైన విధానాన్ని బలవంతంగా రుద్దే ప్రయత్నం చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. అలాగే పిఆర్‌సి, డిఎ బకాయలు వెంటనే చెల్లించాలని, పిఎఫ్‌లోన్ బకాయిలు, సరేండర్ లీవ్ బకాయిలు, ఎపిజిఎల్‌లోన్‌లు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇంకా వేలాది మంది ఉద్యోగులకు 3 నెలలు గడుస్తున్నా జీతాలు ఇవ్వలేదని, వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రవిచంద్ర, వెంగన్న, కిష్టప్ప,నరసింహమూర్తి, సుధాకర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి అభ్యర్థి దీపికను గెలిపించండి

- అసోసియేషన్ ప్రారంభోత్సవంలో వేణురెడ్డి

యూనియన్ బోర్డు ఆవిష్కరిస్తున్న దృశ్యం

హిందూపురం టౌన్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

ప్రజలకు ఏనాడు అందుబాటులో లేని ఎమ్మెల్యే బాలకృష్ణను వచ్చే ఎన్నికల్లో ఓడించి స్థానికంగా వుంటున్న వైసిపి అభ్యర్థి దీపికను గెలిపించాలని వైసిపి నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డి కోరారు. గురువారం హిందూపురం మండలంలోని గొల్లాపురం, తూముకుంట ట్రక్ యజమానుల సంఘం ప్రారంభోత్సవ కార్య క్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అసోసియేషన్ బోర్డు ఆవిష్కరించిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పారిశ్రామికవాడలో కీలకపాత్ర వహిస్తున్న ట్రక్ యజమానులకు, సిబ్బందికి ఏ సమస్యలు వచ్చినా పరిష్కరించేందుకు తాము అందుబాటులో వుంటామని హామి ఇచ్చారు. హిందూపురం ప్రాంతమే కాకుండా రాష్ట్రమంతా పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్న సిఎం జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రి చేసేందుకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు హుమయున్, సర్పంచు దేవరాజు, మండల కన్వీనర్ శ్రీరామ్‌రెడ్డి, తిప్పే రుద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

శ్రీశ్రీ గౌరి సంద్రమ్మ, మారెమ్మదేవి విగ్రహ ప్రతిష్ట

బెలుగుప్ప, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఎర్రగుడి గ్రామంలో శ్రీ గౌరిసంద్రమ్మ మారెమ్మ విగ్రహ ప్రతిష్టను సర్పంచు ప్రకాష్‌రెడ్డి, ఆ గ్రామ ప్రజలు విగ్రహప్రతిష్టను నిర్వహించారు. ఈ విగ్రహ ప్రతిష్టకు గంగపూజ, ప్రతిష్ట అమ్మవారికి సుప్రభాత సేవ మండపం, ఆరాధనలు, వాస్తుహోమం, శ్రీ సుక్తి హోమం, అమ్మవారికి గర్భపూజ ప్రతిష్ట, పూర్ణహోమం, మంత్రపుష్పం, హారతి, హారతిప్రసాదం, అమ్మవారికి ఆలయ ప్రదక్షిణ, అమ్మవారి కలిష ప్రతిష్ట, త్రిశూల ప్రతిష్ట తదుపరి వచ్చిన భక్తాదులకు మంగళ హారతులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తాదులు అమ్మవారిని దర్శించుకున్నారు. వీరికి తీర్థప్రసాదాలు అందించారు. ఎర్రగుడి సర్పంచు ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ.. ఈ గ్రామంలో వెలిసిన మారెమ్మదేవి అమ్మవారికి మా గ్రామానికి చెందిన ప్రజలు ఎంతో కష్టపడి, ఇష్టపడి దేవాలయం నిర్మించి వచ్చిన వారందరికీ అన్నదాన కార్యక్రమం శ్రీ రామలక్ష్మి, పాపిరెడ్డి, కుమారులు అన్నదానం చేయడం ఎంతో మహత్తరమైందని తెలిపారు. ఆ గ్రామానికి చెందిన అమ్మవారి విగ్రహం నారా మహేశ్వరి, నారా సూర్యనారాయణ కుమారులు ఆ విగ్రహాన్ని సొంత ఖర్చుతో విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్‌చిట్స్ ఫండ్ సుధీర్‌నాయుడు, వెంకటేషులు, పురుషోత్తమ, త్రివేది నాయుడు, నరగన్న, ఎరిస్వామి, ఓలప్ప, శంకరయ్య, ఆ గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బిజెవైఎం ఆధ్వర్యంలో రక్తదానం

రక్తదానం చేస్తున్న రవితేజరెడ్డి

హిందూపురం టౌన్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

భారత ప్రధాని నరేంద్రమోడి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని భారతీయ జనతా యువమోర్చా జిల్లా అధ్యక్షులు రవితేజరెడ్డి ఆధ్వర్ యంలో గురువారం హిందూపురం ప్రభుత్వాసుపత్రిలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రవితేజరెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్రరెడ్డి నిరంతరం భారతదేశం కోసం భారతదేశ అభివృద్ధి కోసం పాటుపడే గొప్ప నాయకుడన్నారు. అన్ని వర్గాల సమాన అభివృద్ధి కోరుకునే ప్రధాని నరేంద్రమోడి ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్న అది దేశ ప్రజల అభివృద్ధి కొరకేనన్నారు. దశాబ్దాల కాలం నుండి మరుగున పడిన మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టి మహిళా నాయకులు దేశానికి అవసరమని చాటి చెప్పారన్నారు. అనంతరం ప్రధాని మోడి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్య క్రమంలో మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్ సెంట్రల్ సీడ్ డైరెక్టర్ రమేష్‌రెడ్డి, నాయకులు మేలుకుర్తి హరిరమణమూర్తి, 11వవార్డు కౌన్సిలర్ అంజలి, రమేష్‌రెడ్డి, బిజెవైఎం నాయకులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

గణనాథునికి ప్రత్యేకపూజలు

హిందూపురం టౌన్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

హిందూపురం పట్టణ వ్యాప్తంగా వాడవాడలా వెలసిన గణనాథులు గురువారం నాలుగవ రోజు ప్రత్యేక పూజలు అందుకున్నారు. పట్టణంలోని గణపతి మండపాల్లో భక్తులు పెద్దఎత్తున పూజలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని డిబి కాలనీలోని వీరభద్ర గణపయ్యకు సాయంత్రం భక్తులు వైభవంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు.

ప్రజాస్వామ్య పరిరక్షణ ప్రజల చేతుల్లోనే ఉంది

- ఉమామహేశ్వరనాయుడు

కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ నాయకులు

కళ్యాణదుర్గం టౌన్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

ప్రజాస్వామ్య పరిరక్షణ ప్రస్తుతం ప్రజల చేతుల్లోనే ఉందని, ఆప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందామని కళ్యాణదుర్గం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ మాదినేనిఉమామహేశ్వరనాయుడు తెలిపారు. గురువారం 2023న అనంతపురంజిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గ ఎన్టీఆర్ భవన్ దగ్గర 9వ రోజు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్రహ్మసముద్రం మండలం గుడిగానిపల్లి చెందిన 20 కుటుంబాలు జనసేన పార్టీ నాయకులు సంఘీభావంగా మద్దతుతెలిపారు. అంతకుముందు నియోజకవర్గ పరిశీలకులు నాగేశ్వరరావు యాదవ్ రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఉమాహేశ్వనాయుడు మాట్లాడుతూ.. ప్రజా అజెండాగానే టిడిపిఅజెండాగా ముందుకుసాగుతోందన్నారు. టిడిపిఅధినేత చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా జైలు నుంచి బయటకు వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎవరెన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా..

- అక్రమ కేసులు నుంచి కడిగిన ముత్యంలా బయటికి వస్తారు చంద్రబాబు - టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయ చౌదరి

మాట్లాడుతున్న టీడీపీ నేత ఉన్నం హనుమంతరాయ చౌదరి

కళ్యాణదుర్గం టౌన్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

పట్టణంలోని వాల్మీకి సర్కిల్‌లో టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడుకి తోడుగా ఒక నియంత పాలనపై పోరాటం కోసం మేము సైతం రిలే నిరాహార దీక్ష టిడిపి రాష్ట్రఉపాధ్యక్షులు మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయ చౌదరి, టిడిపి సీనియర్

కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ నేతలు

నాయకులు మోరేపల్లిమల్లికార్జున, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కరణం రామ్మోహన్‌చౌదరి, టిడిపి యువనతే ఉన్నం మారుతి చౌదరి, టిడిపి నాయకులు ఆధ్వర్యంలో చేపట్టిన 8వ రోజు రిలే నిరాహార దీక్షకు తెలుగు దేశం పార్టీ, ఎస్సీ, ఎస్టీలు పెద్ద ఎత్తున హాజరై దీక్షలో పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే ఉన్నం మాట్లాడుతూ.. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా, కుతంత్రాలు చేసినా, అక్రమ కేసుల నుంచి కడిగిన ముత్యంలా మన అధినేత చంద్రబాబు నాయుడు బయటకు వస్తారు. జగన్‌రెడ్డి ప్రభుత్వం ఇసుక, మద్యంతో వచ్చే ఆదాయాన్ని వైసీపీ నాయకులు జోబీలలో వేసుకుంటూ, అప్పులు మాత్రం రాష్ట్ర ప్రజల నెత్తిపై రుద్దుతున్నారన్నారు. చంద్రబాబునాయుడు అక్రమంగా అరెస్టు అయినప్పటి నుంచి కళ్యాణదుర్గం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలందరూ అండగా నిలబడ్డారు. చంద్రబాబు నాయుడు అక్రమంగాఅరెస్టు అయిన్పటినుంచి ఆంధ్రరాష్ట్రంలో ప్రతి ఒక్కరు చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు నిరసిస్తూ, రోడ్లమీదకు వస్తున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ లీడ్‌క్యాప్‌డైరెక్టర్ ఆవుల తిప్పే స్వామి, మాజీ మార్కెట్ యార్డుచైర్మన్ పాపంపల్లి రామాంజినేయులు, రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి లక్ష్మినారాయణ, అనంతపురం పార్లమెంట్ ఉపాధ్యక్షులు వైపి రమేష్, మాజీ జడ్పిటిసి కొల్లాపురప్ప, మాజీ సర్పంచు గాజుల శ్రీరాములు, రాష్ట్ర మాజీ కురుబ కార్పోరేషన్ డైరెక్టర్ డీకె రామాంజినేయులు, మల్లిపల్లి నారాయణ, క్లస్టర్ ఇన్‌చార్జ్ తిమ్మరాయుడు, క్లస్టర్ ఇన్‌చార్జ్ ఇమ్ము, క్లస్టర్ ఇన్‌చార్జ్ నాగరాజు, మాజీ ఎంపిపి దండా వెంకటేషులు, మాజీ సర్పంచు గోవిందరెడ్డి,చింతర్లపల్లి గ్రామసర్పంచుచెన్నకేశవ, గరుడపురంగ్రామ సర్పంచు లక్ష్మణమూర్తి, మాజీ మండల కన్వీనర్ గురుప్రసాద్, మాజీ ప్రధాన కార్యదర్శిరంగప్ప తదితరులతోపాటు అధికసంఖ్యలో టిడిపినేతలు పాల్గొన్నారు.

ఉపాధి కల్పించి వలసలు నివారించాలి

పుట్టపర్తిటౌన్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

రైతులకు, రైతుకూలీలకు ఉపాధిపనులు కల్పించి వలసలను నివారించాలని సిపిఎం పార్టీ సభ్యులు ఇ.ఎస్.వెంకేటష్, బ్యాళ్ళ అంజిలు కోరారు. గురువారం వారు కర్ణాటక నాగేపల్లి సమీపంలో గల ఉపాధి కూలీలను రైతులను కలసి మాట్లాడారు. ఈ సందర్భంగా తమను ప్రభుత్వం ఉపాధి పనులు కల్పించి ఆదుకోకపోతే, మళ్ళీ వలస బాట పట్టాల్సిన పరిస్థితి దాపురించిందని వారి దృష్టికి పలువురు తీసుకెళ్ళారు. ఈ సందర్భంగా ఇఎస్.వెంకటేష్ మాట్లాడుతూ, సత్యసాయి జిల్లా వ్యాప్తంగా వర్షాలు సరైన సమయంలో కురవక పోవడంతో ఎంతో మంది రైతులు పంటలు సాగు చేయలేక రైతులకు, రైతు కూలీలకు ఉపాధి పనులు లేవన్నారు. అదే విధంగా చేతి మగ్గాల వారికి పనుల లేక తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారని, ఈ తరుణంలో వారు బెంగుళూరు, హైదరాబాద్,చెన్నై వంటి నగరాలకు వలస బాట పడుతున్నారని, వారిని ఆదుకోవాలని కోరారు. పెరిగి పోయిన ధరలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, నెల రోజుల నుండి ఉపాధి హామీ పనులు లేక ఇబ్బందులు పడుతున్నామని తక్షణం వాటిని పునరుద్ధరించాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి వెంటనే పనులు కల్పించకపోతే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

నియంతపై పోరాడుదాం

- నియోకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్

సంఘీభావం తెలుపుతున్న నియోకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్

కదిరి టౌన్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

రాష్ట్రంలో నియంత పాలన సాగిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డిపై పోరాటం చేపట్టాలని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ పిలుపునిచ్చారు. జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్టును నిరసిస్తూ గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. టీడీపీ నాయకులకు కందికుంట వెంకట ప్రసాద్ సంఘీభావం తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నేతలపై చేస్తున్న కక్షసాధింపు చర్యలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దీక్ష కార్యక్రమంలో తలుపుల మండలంకు చెందిన తెలుగుదేశం పార్టీ బూత్ కన్వీనర్ మహేశ్వర్ అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందడం జరిగింది. అతని ఆత్మకు శాంతి చేకూరాలని దీక్షా శిభిరంలో రెండు నిమిషాలపాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు మౌనంపాటించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, మహిళ కమిటీ సభ్యురాలు పర్వీన్‌భాను, టీడీపీ నాయకులు కృష్ణమూర్తి, చంద్రశేఖర్, రాజశేఖర్‌బాబు, మనోహర్‌నాయుడు, ఖాదర్‌బాషా, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

మన చంద్రబాబుకు తోడుగా ఉంటాం...

- వైకాపా ప్రభుత్వ నియంత జగన్‌పై పోరాటం చేద్దాం...
- మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్, సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జగదీష్ తదితరులు
- 9వ రోజుకు చేరిన రిలే నిరాహారదీక్షలు
- దీక్షలో గుంతకల్లు నియోజకవర్గం గ్రామీణ ఎస్టీ శ్రేణులు

దీక్షాపరులకు సంఘీభావం ప్రకటిస్తున్న మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్, సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జగదీష్ తదితరులు.

గుంతకల్లు, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం కుట్రపూరితంగా తెదేపా అధినేత చంద్రబాబుపై అక్రమ కేసులతో అరెస్ట్ చేయడం ముఖ్యమంత్రి జగన్‌కు తగదని, మన చంద్రబాబుకు తోడుగా ఉంటామని, ఓ నియంత పాలన

ధీక్షాపరులకు సంఘీభావం తెలుపుతున్న దోనిముక్కల సర్పంచు యు.శ్రీరాములు తదితరులు.

సాగిస్తూన్న తీరుండటంపై మేము సైతం పోరాటం చేధ్ధామని మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దేవరగుడి జగదీష్, టిడిపి జిల్లా పార్లమెంట్ డాక్టర్స్ సెల్ అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు తదితరులు పిలుపునిచ్చారు. గురువారం మున్సిపల్ కార్యాలయం సమీపంలో ధీక్షాశిబిరం ఏర్పాటులో గుంతకల్లు నియోజకవర్గం గ్రామీణ ఎస్టీ శ్రేణులు రమేష్‌నాయక్,బొజ్జేనాయక్, క్రిష్ణానాయక్,శ్రీకుమార్‌నాయక్, కృష్ణమూర్తినాయక్,ఎం.లక్ష్మీనాయక్,వి.స్వామినాయక్,సురేష్‌నాయక్,మీటు నాయక్,తిరుపాల్‌నాయక్,శంకర్‌నాయక్,శ్రీనివాసులునాయక్,చంద్రనాయక్, రాముడునాయక్,ఆంజనేయులునాయక్,బాలప్పనాయక్,బాబునాయక్,ఎన్. వెంకటేష్‌నాయక్,నారాయణనాయక్,నెట్టెప్పనాయక్,నారాయణస్వామినాయక్, ఎర్రిస్వామినాయక్,నాగేంద్రనాయక్, గోపినాయక్,శ్రీనివాసులునాయక్, టి.సరస్వతిబాయి తదితర 26మంది ధీక్షలో పాల్గొనగా వారికి వారు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం రాక్షసపాలన తీరులో ముఖ్యమంత్రిగా ఓ నియంత తీరులో జగన్ కక్ష్య సాధింపు చర్యలుగా కుట్ర రాజకీయాలతో మాజీ ముఖ్య మంత్రి టిడిపి అధినేత చంద్రబాబుపై అక్రమ కేసుల బనాయింపుతో అరెస్ట్ చర్యలు చేపట్టడం తెలుగుప్రజలు ముక్తకంఠంతో ఖండిస్తున్నారన్న సత్యాన్ని వైకాపా పాలకులు గుర్తించాలన్నారు. ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధిని విస్మరిస్తూ కేవలం కక్షలతో అక్రమంగా కేసుల నమోదుతో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగంను అపహాస్యం చేస్తూ పోలీసులచే కేవలం పులివెందుల రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తూ ఓ నియంతగా పాలన చేస్తుండటం ముఖ్యమంత్రిగా జగన్‌కు తగదని, ఇలాగే అక్రమ కేసులతో బెదిరింపులకు పాల్పడటంను మానుకోవాలని, లేనిపక్షంలో రానున్న రోజుల్లో వైకాపా పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్న సత్యాన్ని ఆ పార్టీ శ్రేణులు విస్మరించరాదని హితవు చెప్పారు. సదరు ధీక్షా కార్యక్రమంకు తెలుగుదేశం పార్టీ దోనిముక్కల సర్పంచు యు.శ్రీరాములు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వెంకటశివుడుయాదవ్,మాజీ మార్కెట్‌యార్డు చైర్మెన్ బండారు ఆనంద్‌లతో పాటు సహచర బృందం తదితరులు సంఘీభావం తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

గుంతకల్లు, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

గుంతకల్లు - జి.కొట్టాల గ్రామ రహదారిలోని పురపాలక సంఘం వాటర్ పంప్ హౌస్ సమీపంలో గురువారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో శ్రీనివాసులు (17) అనే యువకుడు మృతి చెందినట్లు వన్‌టౌన్ పోలీసులు పేర్కొన్నారు. సదరు ప్రమాద సంఘటనకు సంబందించి వారు తెలిపిన వివరాల మేరకు... కర్నూలు జిల్లా చిప్పగిరి మండలం ఖాజీపురం కొట్టాల గ్రామంకు చెందిన హరిజన రాజు తనయుడు ద్విచక్రవాహనంలో గుంతకల్లు పట్టణం వైపుకు ప్రయాణిస్తుండగా సదరు వాటర్ పంప్ హౌస్ వద్ద ఎదురుగా వస్తున్న ఓ ట్రాక్టర్ వాహనం తప్పించబోయి ప్రమాదవశాత్తు కిందపడి తీవ్రంగా గాయపడగా స్థానికులు గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యసేవలకు జిల్లా కేంద్రంకు తరలిస్తుండగా గుత్తి పట్టణం మార్గమధ్యంలో మృతి చెందడంతో గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి శవపరీక్షల నిమిత్తం తరలించినట్లు సమాచారం.

గుంతకల్లు మున్సిపల్ చైర్మెన్ పదవిపై విజయవాడకు తరలిన ఇరువర్గాలు

- హామీను నిలుపుకోవడంలో ఎంపి.ఎమ్మెల్యే మొండిచేయి..?
- చైర్మెన్ గిరిపై "" బాబాయి.. అబ్బాయి... ""ల వర్గపోరు..?
- ఎవరికి దక్కేనో రాయబారాల ఫలితంకై పెద్దిరెడ్డి, సజ్జల చెంతకు..?

గుంతకల్లు, సెప్టె

వివిధ ఆకృతులతో ఆకట్టుకుంటున్న గణనాథులు

వినాయకున్ని దర్శించుకుంటున్న భక్తులు, అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

తాడిపత్రిఅర్బన్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

వినాయకచవితి పండుగను పురస్కరించుకుని పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో వివిధ ఆకృతులతో ఏర్పాటు చేసిన గణనాథుల విగ్రహాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఇందులో భాగంగా పట్టణంలోని కృష్ణాపురం 7వరోడ్డులో ఏర్పాటు చేసిన వినాయకుడు భక్తులకు విశేషంగా ఆకట్టుకుంటున్నారు. అదేవిధంగా గురువారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అలాగే యల్లనూరురోడ్డులోని చౌడమ్మగుడి వద్ద ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం వద్ద కూడా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పండుగ సందర్భంగా నిర్వాహకులు ఆటల పోటలు, నృత్య పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో రామాంజినేయులు, వాల్మీకి నరేష్, విజయ్‌నాయుడు, తదితరులు పాల్గొన్నారు. ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన విగ్రహాలను చూసేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివస్తుండడంతో వినాయకుని మండపాలు కిక్కిరిసిపోతున్నాయి.

యోగా గురువుకు సన్మానం

యోగా గురువు శివన్నను సన్మానిస్తున్న దృశ్యం

యాడికి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని విజన్ పాఠశాలలో గురువారం యోగా గురువు శివన్నను ఘనంగా సన్మానించారు. ఇటీవల జిల్లా స్థాయిలో నిర్వహించిన యోగా పోటీల్లో మొదటి స్థానంలో నిలిచి విజేతగా నిలిచిన యోగా గురువు శివన్న ఘనంగా సత్కరించారు. అనంతపురం జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన యోగా పోటీల్లో యాడికి మండలం నుండి శివన్న ఆధ్వర్యంలో పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు. ఇందులో యాడికి మండలానికి చెందిన పలువురు క్రీడాకారులు విశేష ప్రతిభ కనబరిచారు. వారిని గురువారం యాడికి లియో క్లబ్ అధ్యక్షులు, విజన్ పాఠశాల కరస్పాండెంట్ విశ్వనాథ్, జనవిజ్ఞానవేదిక జిల్లా కార్యదర్శి, స్టాంపు రైటర్ అబ్దుల్‌రజాక్‌లు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విశ్వనాథ్, శివన్న మాట్లాడుతూ యోగా మన నిత్య జీవితంలో ముడిపడి వుంటుందన్నారు. కాకపోతే నిర్దిష్ట సమయంలో క్రమబద్ధంగా శిక్షణ తీసుకుంటే యోగా సులభమన్నారు. నేర్చుకోవాలన్న ఆసక్తి వుంటే తాను ఎక్కడికైనా వచ్చి ఉచితంగా నేర్పిస్తానన్నారు. విద్యార్థులకు యోగా వల్ల కలుగు ప్రయోజనాలను శివన్న వివరించారు. అనంతరం విజన్ పాఠశాల విద్యార్థి శ్రీకర్ యోగా పోటీల్లో ప్రథమ బహుమతి పొందిన సందర్భంగా అతన్ని ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటిపరీక్షలు

యాడికి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

మండలంలోని రాయల చెరువు నెంబర్-1 మండల పరిషత్ పాఠశాలలో గురువారం తాడిపత్రి డివిజన్ జిపిఎంఒ మధుసూదన్ రాజు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా, జిల్లా సివిల్ సర్జన్ డాక్టర్ సైదన్న ఆదేశాల మేరకు విద్యార్థులకు 61 మంది ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. ఇందులో అవసరమైన ముగ్గురు విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలు అందచేస్తామని తెలిపారు. ఈ కార్య క్రమంలో ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు పి.జయమ్మ, మునేశ్వరి, విద్యార్థులు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

నేడు రిలే నిరాహారదీక్షకు హాజరుకండి

రుద్రమనాయుడు

యాడికి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా యాడికి మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయం ఎదురుగా శుక్రవారం ఉదయం 9 గంటలకు రిలే నిరాహారదీక్షను ప్రారంభించడం జరుగుతుందని క్లాస్-1 కాంట్రాక్టర్ చవ్వా గోపాల్‌రెడ్డి, మండల కన్వీనర్ రుద్రమనాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, మాజీ సర్పంచులు, అభిమానులు, మాజీ ఎంపిటిసిలు అందరూ హాజరు కావాలని వారు కోరారు.

ప్రశాంతంగా వినాయకుని నిమజ్జనం

అమడగూరు, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

వినాయకుని విగ్రహాన్ని ఊరేగిస్తున్న దృశ్యం

మండలంలోని గువ్వల పల్లి గ్రామంలో వినాయకుని నిమజ్జన కార్యక్రమం గురువారం ప్రశాంతంగా జరిగింది. ఇందులో భాగంగా వినాయకుని లడ్డు వేలం నిర్వహించగా అదే గ్రామానికి చెందిన హరిప్రసాద్ 2116 రూపాయలకు దక్కించుకున్నారు. ఎస్ఐ వెంకటనారాయణ పోలీసు బందోబస్తు నిర్వహించారు. గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ఎర్రగుండ్ల శ్రీనివాసరెడ్డి, వాసుదేవరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, పొట్టేరి రమేష్, సురేష్, హరి, ఆది, మహేష్, రామాంజులు, రామచంద్ర, సురేంద్ర, మదన్, చిన్న, రవి, దిలీప్, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ఉత్సాహంగా, ఉల్లాసంగా గణేష్ నిమజ్జనం



నిమజ్జనానికి బయలుదేరిన గణపయ్యలు

ఓబుళదేవరచెరువు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

మండల కేంద్రంలో ఐదు రోజులుగా కొలువై పూజలందుకున్న ఆదిదేవుడు గణపతి నిమజ్జన మహోత్సవం గరువారం యువతీ యువకుల కోలాహలం మధ్య ఉత్సాహంగా ఉల్లాసంగా జరిగింది. వినాయక చవతి పర్యదినాన్ని పురస్కరించుకుని శివాలయం, దేవాలయం వీధి, సత్యమ్మవీధి, ఎస్సీ కాలనీ, బిసి కాలనీ, మండల పరిషత్ కార్యాలయం వెనుక వీధి, సుందరయ్య కాలనీ తదితర 16 చోట్ల కొలువైన గణపయ్యలను ప్రత్యేక వాహనాల్లో అలంకరించి మధ్యాహ్నం నుండి పురువీధుల్లో ఊరేగించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. స్థానికులు, భక్తులు స్వామి వారికి కాయ, కర్పూరం సమర్పించి ఈ యేడాదంతా సంవృద్ధిగా వర్షాలు కురిసి ఈ ప్రాంతమంతా సస్యశామలంగా ఉండేలా చూడాలని ఆ దేవున్ని మొక్కుకున్నారు. డీజే శబ్దాలు చప్పుల్లతో యువతీ యువకులు నృత్యాలతో ఆద్యంతో నిమజ్జన ఊరేగింపు యాత్ర సాగింది. నల్లమాడ సిఐ రాజేంద్ర యాదవ్ ఆదేశాల మేరకు ఏఎస్సై కిశోర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

విద్యుత్ షాట్ సర్క్యూట్‌తో ప్రమాదం

మంటల్లో కాలిపోయిన వస్తువులు

ఓబుళదేవరచెరువు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

మండల పరిధిలోని మామిళ్లకుంట్లపల్లిలోని ఎద్దుల శంకర్‌రెడ్డి ఇంటిలో బుధవారం అర్ధరాత్రి విద్యుత్ షాట్ సర్క్యూట్‌తో మంటలు వ్యాపించి కంప్యూటర్‌తో పాటు ఇంటిలోని ఇతర వస్తువులు బుగ్గిపాలు అయినట్లు భాదితుడు వాపోయాడు. ఉన్న ఫలంగా విద్యుత్ షాట్ సూర్యూట్‌తో మం టలు వ్యాపించాయని కంప్యూటర్, లాప్‌టాప్, ప్రింటర్, కొరియర్ కంపెనీకి సంబంధించిన డాక్యుమెంట్లు, ఫార్సెల్స్, బట్టలు, నిత్యావసర సరుకులు పూర్తిగా కాలి బూడిద అయినట్లు భాదితుడు శంకర్‌రడ్డి తహశీల్దార్ రామ నాథరెడ్డికి వినతి పత్రం అందచేశాడు. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో మంట లను ఆర్పలేకపోయామని పెద్ద ఎత్తున ఆస్తి నష్టం జరిగినట్లు ఆవేదన చెందాడు.

అయ్యప్ప ఆలయానికి గంట అందచేత

ఓబుళదేవరచెరువు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

గుడి గంటను అందచేస్తున్న శ్రీకాంత్

మండల పరిధిలోని యం కొత్తపల్లి బండపై వెలసిన శ్రీ ధర్మశాస్త అయ్యప్ప స్వామి ఆలయానికి గురువారం మండల కేంద్రానికి చెందిన మొబైల్ సెంటర్ నిర్వాహకుడు శ్రీకాంత్ గుడి గంటను అందచేసినట్లు ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు తెలిపారు. అయ్యప్పస్వామి ఆలయానికి గంటను అందచేసి శ్రీకాంత్ తన భక్తిని చాటుకున్నారని అయ్యప్పస్వామి దీవెనలు అయనపై ఎల్లవేళలా ఉంటాయని ఆంజనేయులు నాయుడు ఆశీర్వదించారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న పూల

నల్లచెరువు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:

మండల పరిధిలోని తలమర్లవాండ్లపల్లి పంచాయతీలోని గొల్లపల్లిలో నిలకంఠ ప్రమాదవశాత్తు మరణించిన విషయాన్ని మండల నాయకులు కల్లిపల్లి శ్రీనివాసులు, శ్రీధర్‌రెడ్డిలు వైసిపి పార్టీ సిఈసి సభ్యులు పూల శ్రీనివాస్‌రెడ్డికి తెలియజేయడం జరిగింది. పూలశ్రీనివాస్‌రెడ్డి మృతుడు నిలకంఠ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబాన్ని పరామర్శించి రూ. 10వేలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. వైసిపి సిఈసి సభ్యులు పూలశ్రీనివాస్‌రెడ్డితో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని మృతదేహానికి నివాళులు అర్పించడం జరిగింది.

ఏకగ్రీవంగా గంగమ్మ ఆలయ కమిటీ ఎన్నిక

తనకల్లు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:

మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన గంగమ్మ ఆలయ నిర్మాణ కమిటీని రజక సంఘం ఆధ్వర్యంలో గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కమిటీలో అధ్యక్షుడిగా డి. గంగాధర్, గౌరవాధ్యక్షులుగా డి. అంజన్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా ఈ. నారాయణ, శ్రీనివాసులు, ప్రదాన కార్యదర్శులుగా ఈ. హరినాథ్, శ్రీరాములు, పి. మల్లికార్జున, కోశాధికారిగా ఆంజినేయులు, కమిటీ సభ్యులుగా వై.అనిల్, వెంకటప్పలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మా మీద నమ్మకముంచి మాకు ఈ భాద్యతలును అప్పజెప్పినందుకు ఆలయానికి ఎంతో కృషి చేస్తామని వారు అన్నారు.

వైఎస్ఆర్ భీమా తక్షణ సాయం పంపిణీ

వైఎస్ఆర్ భీమా అందిస్తున్న దృశ్యం

శింగనమల, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

మండల కేంద్రంలో నివాసం ఉన్న వడ్డే రమేష్ గత మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందడంతో గురువారం ఎంపిడిఓ నిర్మలాకుమారి, వారి ఇంటికి వెళ్లి వైఎస్ఆర్ భీమా తక్షణ సాయం కింద 10 వేలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచు లక్ష్మినారాయ ణరెడ్డి, నవీన్‌కుమార్, అనిల్‌కుమార్, సోషల్ వెల్ఫేర్ అధికారి నాగేంద్ర, మహిళాపోలీస్ హరిత గ్రామస్తులు పాల్గొన్నారు.

నారాయణ పాఠశాల పూర్వ విద్యార్థి ఇస్రో శాస్త్రవేత్తకు అభినందన సభ

పూర్వ విద్యార్థిని అభినందిస్తున్న దృశ్యం

అనంతపురం క్లాక్ టవర్, సెప్టెంబర్ 21,ప్రభా తవార్త: అనంతపురం నగరం నారాయణ ఖాజానగర్ బ్రాంచి నందు 2009,2010న11లో చదివిన పూర్వ విద్యార్థి లయిన అనమల సాయి చందనను నారాయణ పాఠశాలల ఎజిఎమ్ సి.రమేష్ అభినందించారు. ఆమె ఇస్రో సంస్థలో సైటిస్టుగా చేరి,ఇటివల భారత దేశంలో విజయవంతంగా ప్రయోగించిన చంద్రయాన్ -3లో కీలక పాత్ర పోషించిన నారాయణ పాఠశా లల సిఆర్ ప్రేమ్ సాగర్ అభినందిం చారు.ఈ కార్యక్రమంలో నారాయణ పాఠశాలల ప్రిన్సిపల్ శ్రీధర్,హను మంతరెడ్డి, రాధానాయుడు పాల్గొని విద్యార్థిని సన్మానించారు. సన్మాణ సభలో అద్యాపక బృందం పాల్గొని విద్యార్థిని అభినందించారు.

సర్పంచ్ అంజినేయులు యాదవ్‌ను పరామర్శించిన జిల్లా అధ్యక్షులు. ఎంపిపిలు, జెడ్పిటిసి, సర్పంచ్‌లు,ఎంపిటిసిలు,నాయకులు

సర్పంచ్ అంజినేయులను పరామర్శిస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త: అనంత రూరల్ మండలం రాచానపల్లి గ్రామ సర్పంచ్ అంజినేయులు యాదవ్‌పై స్థానిక టిడిపి నాయకులు గురువారం దాడి చేయడంతో గాయపడి చికిత్స పొంది ఇంటీ వద్ద ఉన్న అంజినేయులు యాదవ్‌ను వైకాపా జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపాల్‌రెడ్డి,బిసి నాయకుడు ధనుంజయ యాదవ్, ముదిగుబ్బ ఎంపిపి ఆదినారాయణ యాదవ్,జెడ్పిటిసి చంద్రకు మార్, యూత్ కన్వీనర్ శ్రీనివాసులు,మాజీ సర్పంచ్ మూలి లోక్‌నాథ్‌రెడ్డి, సర్పంచులు క్రిష్టయ్య, గంగాధర్‌రెడ్డి,కాటప్పగారి కృష్ణారెడ్డి,సు బ్బిరెడ్డి, ఎంపిటిసిలు గౌస్,సందీప్ యాదవ్,పెన్నోబిలేసు, నాయకులు ఈశ్వరయ్య,ఉట్టీ బాలకృష్ణ,పూజారి రామ్మోహన్, మాధన్న యాదవ్, మాధవరెడ్డి,కొండరెడ్డి, శ్రీరాంరెడ్డి,బానుకోట శివ,ఆదినారాయణ యాదవ్, వీరేష్, అధిక సంఖ్యలో కార్యకర్తలు దాడి జరిగిన విషయంను తెలుసుకుని గురువారం సర్పంచ్ అంజినేయులు ఇంటీ వద్దకు వచ్చి పరామర్శించి సర్పంచ్‌ను ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందని అడిగి తెలుసుకుని ఆధైర్యపడవద్దు నీకు మేము అంత, వైఎస్సార్‌సిపి పార్టీ అండగా ఉందని భరోసా కల్పించారు.

వ్యవసాయానికి పెద్ద పీట వేసిన ముఖ్యమంత్రి - ఎంపీపీ

మాట్లడుతున్న ఎంపీపీ సునీత

బుక్కరాయసముద్రం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి వ్యవసాయానికి పెద్దపీఠవేశారు గ్రామస్థాయిలోనే రైతుభరోసా కేంద్రలు ఏర్పాటుచేసి వ్యవసాయానికి కావలసిన విత్తనాలు, ఎరువులు అందుబాటు లో ఉంచారని ఎంపీపీ దాసరి సునీత, సర్పంచు పార్వతి అన్నారు. గురు వారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని కొట్టాలపల్లి గ్రామంలో పట్టుబడి(సీరికల్చరర్) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతు పట్టు పంటలు సాగుచే యడానికి రైతులు ఆసక్తి చూపుచున్నారు.వారికోసం ప్రభుత్వం షెడ్డు కట్టుకోవడానికి,మొక్కలు నాటుకోవడానికి ఇతర సామాగ్రి కోసం ప్రభుత్వం పెద్దమెత్తంలో సబ్సిడీ రూపేణా అందిస్తుందని దీనితోపాటు ఎన్ఆర్‌జిఎస్ పథకం ద్వారా తోడ్పటు అందించడం జరుగుతుం దన్నారు.అందులో పట్టు రైతులకు కూలి ఖర్చు తక్కువగా ఉంటు అదిక లాభ లు వస్తాయన్నారు.పట్టు సాగుచేయడానికి రైతులు ముందుకు రావాల న్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సిరికల్చర్ ఆఫీసర్ ఆంజనేయులు, ఓబిలేసు సచివాలయం సిబ్బంది,రైతులు తదితిరులు హాజరైనారు.

జిపిఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తూ నిరసన

- ఎపిసిపిఎస్ఈఎ

నిరసన తెలియజేస్తున్న ఏపిసిపిఎస్ఈఏ నేతలు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు జిపిఎస్ విధానం అమలు చేయడాన్ని నిరసిస్తూ ఎపిసిపిఎస్ఈఎ ఉద్యోగులు క్లాక్ టవర్ దగ్గర నిరసన వ్యక్తం చేస్తూ గాంధీ మహాత్ముని వినతిపత్రం సమర్పించడం జరిగింది. ప్రతి పక్షంలో ఉన్నప్పుడు ఇచ్చిన సిపిఎస్ రద్దు హామీని నిలబెట్టుకోవాలని, అధ్యక్షులు కార్యదర్శి వెంకటేష్, రామన్న కోరారు. గ్యారెంటెడ్ పెన్షన్‌పథకాన్ని క్యాబినెట్ ఆమోదించడాన్ని ఎపిసిపిఎస్ఈఎ ఉపాధ్యాయ సంఘం అనంతపురం జిల్లా శాఖ పూర్తిగా ఖండిస్తోంది. ఎన్నికల ముందు ప్రతిపక్ష హోదాలో మనందరి ప్రభుత్వం వస్తుంది ఒక వారంలో సిపిఎస్ రద్దు చేస్తామని ప్రనటచేసి మేనిఫెస్టోలో మొట్టమొదటిగా సిపిఎస్ రద్దు చేస్తాం అని ప్రకటించడం జరిగింది. ఇప్పుడు ఓపిఎస్ అమలు చేయకుండా జిపిఎస్ అనే కొత్త పదాన్ని చేర్చి దాదాపు రెండు లక్షల యాభై వేల మంది ఉద్యోగులకు నమ్మకం లేని, భరసా లేని, భద్రత లేని జిపిఎస్ అమలు చేయడంచాలా బాధాకరం మరి ఎలాంటి హామీ ఇవ్వకుండా దాదాపు ప్రస్తుతం 6 రాష్ట్రాలు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తున్నారు. మన ప్రభుత్వం కూడా మొండి వైఖరి విడనాడి జీపిఎస్ అనే విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అపుస్ అధ్యక్షులు ఎరిస్వామి, నాయకురాలు కవిత, ఉష, తులసి, ప్రమీళమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పండుగ సీజన్‌లో కియా వేగవంతమైన డెలివరీలు

అనంతపురం కల్చరల్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

మాస్ ప్రీమియం కార్ల తయారీదారులలో ఒటైన కియా ఇండియా జిటి ఎక్స్ ప్లస్, ఎక్స్‌లైన్ అంటూ రెండు కొత్తవేరియంట్లను ఆవిష్కరించింది. కస్టమర్ల కోసం విలువ ప్రాతిపదులను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకున్న కియా మెరుగైన ఫీచర్స్‌ను సైతం జోడించింది. ఈ సందర్భంగా కియా ఇండియా నేషనల్ హెడ్ సేల్స్ అండ్ మార్కెటింగ్ మార్తీప్ సింగ్ బ్రార్ కొత్త సెల్టోస్ లైనప్లో సగటు వెయిటింగ్ పీరియడ్ దాదాపు 15-16 వారాలు, దీపావళికి ముందు డెలివరీలకు హామీ ఇచ్చే ఈ కొత్త వేరియంట్ల పరిచయంతో ఇది 7-9 వారాలకు తగ్గించబడుతోందన్నారు. లుక్ , టెక్, అసిస్టెడ్ సిస్టమ్స్‌లో రాజీ పడకుండానే, త్వరలో డెలివరీ కావాలనుకునే టెక్-అవగాహన ఉన్న కస్టమర్ల కోసం ఈ వేరియంట్లు జాగ్రత్తగా రూపొందించబడ్డాయని తెలిపారు.

కర్ణాటక మద్య స్వాధీనం

అక్రమ మద్యాన్ని చూపుతున్న పోలీసులు

రాప్తాడు, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

మండల పరిధిలోని పాలచర్ల గ్రామంలో గురువారం రాబడిన సమాచారంపై సిబ్బందితోపాటు వెళ్లి పాలచర్ల గ్రామంలో కర్ణాటక మద్యం అమ్ముతున్న తలారీ అహోబిలప్ప, బోయ పెద్దన్న, బింగి రాయమ్మలను అరెస్టు చేసి వారి వద్ద నుంచి హేవర్డ్స్ చీర్స్ విస్కీ 90 ఎంఎల్ 72 టెట్రా పాకెట్స్ 180 ఎంఎల్ 10 పాకెట్స్ మొత్తం 82 పాకెట్స్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచగా వారికి జడ్జి రిమాండ్ విధిం చారు. మండలంలో ఎక్కడైనా కర్ణాటక మద్యం అమ్మినా, పేకాట, మట్కా వంటి అసాంఘీక కార్యకలాపాలు నిర్వహిస్తే 9440 796817 నంబర్‌కు సమాచారం ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటాము అని ఎస్ఐ అన్నారు.

జిపిఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తున్నాం.. ఆపస్

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ విధానాన్ని మార్పు చేస్తూ గ్యారెంటెడ్ పెన్షన్ పథకాన్ని క్యాబినెట్ ఆమోదించడాన్ని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం అనంతపురం జిల్లా శాఖ పూర్తిగా ఖండిస్తోంది. ఎన్నికల ముందు ప్రతిపక్ష హోదాలో మనందరి ప్రభుత్వం వస్తుంది ఒక వారంలో సిపిఎస్ రద్దు చేస్తామని ప్రకటన చేసి మేనిఫోస్టోలో మొట్టమొదటగా సిపిఎస్ రద్దు చేస్తామనిప్రకటించడం జరిగిందని గుర్తు చేశ్శారు. మరి ఇప్పుడు ఓపిఎస్ అమలు చేయకుండా జిపిఎస్ అనే కొత్త పదాన్ని చేర్చి దాదాపుగా లక్ష యాభై వేల మంది ఉద్యోగస్తులకు నమ్మకం లేని, జిపిఎస్ అమలు చేయడం చాలా బాధాకరమని ఎలాంటి హామీ ఇవ్వకుండా దాదాపు ప్రస్తుతం 6 రాష్ట్రాలు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తున్నారన్నారు. ఈ ఇదే వైఖరి ప్రభుత్వం అవలంభించి జిపిఎస్ అమలు చేస్తే పోరాటాలు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం సిద్దంగా ఉందని హెచ్చరించారు.

అరెస్టులతో టీడీపీ కార్యకర్తలను భయపెట్టలేరు - నియోజకవర్గ పరిశీలకులు ముక్తియార్ అహ్మద్

మాట్లాడుతున్న ముక్తియార్ అహ్మద్

శింగనమల, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

అక్రమ అరెస్టులతో టీడీపీ కార్య కర్తలను భయ పెట్టలేరని టిడిపి నియోజకవర్గ పరిశీలకులు ముక్తి యా ర్ అహ్మద్ పేర్కొన్నారు. గురు వా రం టీడీపీ జాతీయ అధ్యక్షు లు నారా చంద్రబాబు నాయుడు అక్ర మ అరెస్టుకు నిరసనగా మండల కేంద్రంలో టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎం ఎస్. రాజు ఆధ్వ ర్యంలో మసూద్ స్వామి దర్గాలో పూజలు నిర్వహించి తహశీల్దారు కార్యా లయం వరదకు భారీ ర్యాలీ నిర్వహించాలని ప్రకటించడంతో వెంటనే స్పందించిన పోలీసులు ర్యాలీకి వస్తున్న ఎంఎస్.రాజును బుక్కరాయ సముద్రంలో అరెస్టు చేశారు. అప్పటికే దర్గాకు చేరుకున్న నియో జకవర్గ పరిశీలకులు ముక్తియార్ అహ్మద్, గార్లదిన్నె మాజీ జడ్పిటిసి గాండ్ల విశాలాక్షి, టిడిపి నాయకు లను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలిం చారు. ఈ సందర్భంగా ముక్తియార్ అహ్మద్ మాట్లాడుతూ.. ఎన్ని అరెస్టులు చేసినా రానున్న ఎన్నికల్లో తెలుగు దేశంపార్టీ విజయం సాధిస్తు ందని వైకాపాకు ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు మాసుల్ చంద్రమోహన్, చెంద్రాయుడు, సి.వెంకటేష్, ఎస్సీ సెల్ జిల్లా అ ధ్యక్షులు నాగరాజు, ఎరిస్వామి, గ్రామ కమిటీ అధ్యక్షులు బండి వెంకట నారాయణ, జడేజా, నాగభూషణం, ఫకృద్దీన్, చిరంజీవి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

నందమూరి బాలకృష్ణపై మంత్రి అంబటి వ్యాఖ్యలు సరికాదు

డేగల కృష్ణమూర్తి

- తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి

శింగనమల, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణపై గురువారం అసెంబ్లీలో మంత్రి అంబటి చేసిన వ్యాఖ్యలు సరికాదని అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి పేర్కొన్నారు. ఈ రోజు జరిగిన సంఘటన తెలుగు రాష్ట్రాల్లో నందమూరి అభిమానుల్లో తీవ్ర ఆవేదన కలిగిందని భవిష్యత్తులో ఆ కుటుంబంపై అవాకులు, చవాకులు పేలితే తీవ్ర పరిణా మాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. వెంటనే వైసీపీ నాయకులు మంత్రి అంబటి రాంబాబు నందమూరి బాలకృష్ణకు క్షమాపణ చెప్పాలని లేకుంటే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు.

10వ తరగతి ఫీజు చెల్లింపుకు గడువు పొడిగింపు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

రాబోయే మార్చిలో జరగబోవు 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు పరీక్ష తప్పిన (ప్రైవేట్), మైగ్రేషన్ పత్రము కోసం విద్యార్థులు చెల్లించవలసిన రుసుము తేదీలను పొడిగించినట్లు డిఇఓ నాగరాజు, ఏసి గోవిందనాయక్ గురువారం ఒక ప్రకటనలలో తెలిపారు.

ఓపెన్ స్కూల్ అడ్మిషన్ల గడువు పొడిగింపు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యా పీఠం (ఏపిఓఎస్ఎస్) ద్వారా 2023-2024 విద్యా సంవత్సరంనకు సంబంధించి 10వ తరగతి, ఇంటర్మీడియెట్ తరగతులలో అడ్మిషన్ పొందడానికి ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యా పీఠం సంచా లకులు వారు జులై 27న నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని, 10వ తరగతిలో చేరుటకుగాను 14 సంవత్సరాలు నిండిన వారికి, ఇటర్మి డియెట్ చేరుటకుగాను 10వ తరగతి చేరుటకుగాను 14సంవత్సరాలు నిండిన వారికి, ఇంటర్మిడియెట్ చేరుటకుగాను 10వ తరగతి పాసై 15 సంవత సఱలు నిండిన వారు దరఖాస్తులు చేయుటకు అర్హులని, దరఖాస్తు గడువును ఈ నెల 30వ తేది వరకు పొడిగించడం జరిగిందని డిఇఓ నాగరాజు, ఏసి గోవి ందనాయక్ గురువారం ఒకప్రకటనలో తెలిపారు. నిర్ణీత రుసుముతో ఆన్‌లైన్ దరఖాస్తును సమర్పించడానికి ఈ నెల 30వ తేది చివరి రోజు అని తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యాసకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాల్సిందిగా కోరారు. అదనపు సమాచారం కోసం వెబ్‌సైట్‌ను లేదా మీకు సమీ

04ATP21_04ATP21.qxd 21-09-2023 PM 10:52 Page 1

వైసిపి నాయకుల వెన్నులో వణుకు మొదలైంది

- చంద్రబాబు అరెస్టు తర్వాత.. జగన్‌కి ఎందుకు జ్వరం వచ్చింది - రానున్న రోజుల్లో మీరంతా ఊచలు లెక్కించక తప్పదు - పేరూరు రిలే దీక్షల్లో మాజీ మంత్రి పరిటాల సునీత హెచ్చరికలు - అసెంబ్లీలో బాలకృష్ణపై అంబటి చేసిన వ్యాఖ్యల మీద ఆగ్రహం

సంఘీభావంగా ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

మాజీ మంత్రి పరిటాల సునీతను సన్మానిస్తున్న దృశ్యం

రామగిరి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టు తరువాత వైసిపి నాయకుల వెన్నులో వణుకు మొదలైందని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా రామగిరి మండలం పేరూరులో రాప్తాడు నియోజకవర్గ తెలుగు మహిళల ఆధ్వర్యంలోరిలే దీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మాజీ మంత్రి పరిటాల సునీత కూడా దీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపారు. అనంతరం మహిళలతో కలిసి పేరూరులో భారీ ర్యాలీ నిర్వహించారు. సీఎం జగన్‌కు వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ.. చంద్ర బాబును అనవసరంగా అరెస్టు చేయించామన్న భయం వైసీపీ నాయకుల్లో స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ముఖ్యంగా సీఎం జగన్‌కు ఏకంగా జ్వరం వచ్చిందని కామెంట్ చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా వేలాది మందికి శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించడమే చంద్రబాబు చేసిన నేరమా అంటూ పరిటాల సునీత ప్రశ్నించారు. రాష్ట్రంలోనే కాకుండా దేశ విదేశాల్లో ఉన్న వారు చంద్రబాబు వల్లే తాము ఈ స్థాయిలో ఉ న్నామంటూ సంఘీభావ నిరసనలు చేస్తుండటం ప్రభుత్వానికి కనిపిం చడం లేదా అని నిలదీశారు. నాలుగేళ్లుగా చంద్రబాబుపై ఏం కేసు పెట్టాలో తెలియక చివరకు స్కిల్ డెవలప్‌మెంట్ స్కాం అంటూ అరెస్టులు చేశార న్నారు. రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి పేరూరు జలాశయానికి నీరు ఇస్తానని ప్రగల్భాలు పలికారని, కానీ ఆయన చేసింది ఏమి లేదని సునీత అన్నారు. తాము గతంలో తీసుకొచ్చిన ప్రాజెక్టులను రద్దు చేసి ఈ ప్రాంతా నికి తీవ్ర అన్యాయం చేశారన్నారు. ఎమ్మెల్యే సోదరులు చేసిన అక్రమాలపై ఖచ్చితంగా విచారణ జరుగుతు ందన్నారు. చంద్రబాబు అరెస్టు తర్వాత ఎవరు భయ పడాల్సిన అవసరం లేదని ఆయన కచ్చితంగా బయటకు వసా రని అప్పటి వరకు మన పోరాటం ఆప కూడదని పరిటాల సునీత సూచించారు.

హక్కుల కోసం ఉద్యమిస్తే అరెస్టులు అన్యాయం

- ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి

రాప్తాడు, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

సమాన హక్కులు కల్పించాలని ఉద్యమాలు చేస్తున్న వారిని అక్రమంగా అరెస్టులు చేయడం తగదని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి మండి పడ్డారు. గురువారం సాకే హరిని రాప్తాడు ఎస్ఐ పి.వై. ఆంజినేయులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌లో ఉంచారు. ఈసం దర్భంగా సాకే హరి మాట్లాడుతూ.. జనాభా దామాషా ప్రకారం అంద రికీ సమాన వాటా న్యాయం జరగాలని భారత రాజ్యాంగం చెబుతోందని దీనికి విరుద్ధంగా కొందరికే అధికశాతం కల్పించడం అన్యాయమన్నారు. బిసిల్లో ఉన్న రిజర్వేషన్ ఎస్సీల్లో ఎందుకు అమలు చేయరని ప్రశ్నించారు. స్వేచ్ఛ, హక్కులు, వివక్షతపై పోరాటం చేస్తున్న వారిని అరెస్టులు చేసి నిర్బం ధం చడం పరిపాటిగా మారిందని వాపో యారు. ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందరినీ అరెస్టులు చేయించి ఆయనొక్కడే బయట ఉండాలని కోరుకుంటున్నట్లుగా ఉంద ని తెలిపారు. ప్రతి సారి ఇలా అరె స్టులు చేయడమంటే కక్ష సాధింపులా ఉందన్నారు. తీరు మార్చుకోక పోతే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడం ఖాయమన్నారు.

పోలీసులు అరెస్టు చేసిన సాకే హరి

ప్రభుత్వ భవనాలు 60 శాతం పూర్తి

అనంతపురం ఓల్డ్‌టౌన్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న గ్రామ సచివాలయాలు, ఆర్‌బికెలు, వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్‌లు జిల్లా వ్యాప్తంగా 60 శాతం పూర్తి అయ్యాయని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి భాగ్యరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ అనంతపురం జిల్లాకు గ్రా మ సచివాలయాలు 432 మంజూరు కాగా అందులో 281 భవనాలు పూర్తి అయ్యాయని, రైతు భరోసా కేంద్రాలు 361 మంజూరు కాగా వాటిలో 238 పూర్తయ్యాయని, అలాగే వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్‌లు 270 మంజూరు కాగా 137 భవనాల నిర్మాణాలు పూర్తయ్యాయన్నారు.

వీటి కోసం రూ. 32 961 లక్షలు కేటాయించగా ఇప్పటి వరకు రూ.20286 ఖర్చు చేశామని తెలిపారు. మిగిలిన భవనాలు వివిధ స్థాయిలో నిర్మాణం జరుగుతోందని వాటిని సైతం ఈ ఏడాది చివరికి పూర్తి చేసే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు.

మండలానికి రూ.60 లక్షల పనులు మంజూరు : ఈ ఆర్థిక సంవత్సరం కేటాయించిన నిధులు నిధులకు అదనంగా మరొక 60 లక్షలు జిల్లాలోని ప్రతి మండలానికి కేటాయించాలని ఇందులో ప్రభుత్వ భవనాలు, సిసి రోడ్లు, డ్రై యిన్స్, తాగునీటి కోసం ఈ నిధులు వినియోగించనున్నట్లు ఆయన తెలిపారు.

పనులు ఫుల్..డబ్బులు నిల్ : పంచాయతీరాజ్ శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టర్లకు చేతినిండా పనులు వున్నప్పటికి చేసిన పనులకు ఇప్పటి వరకు సగం బిల్లులు కూడా చెల్లించలేదు దీంతో శాఖలో పనులు చాలా వున్నాయి కానీ డబ్బులు ఏమాత్రం లేవని కాంట్రాక్టర్లు చర్చించుకుంటున్నారు. డబ్బులు చెల్లించితే కానీ పనులు చేయలేని స్థితిలో వున్నామని వారు పేర్కొంటున్నారు.

మీడియాను కలవను : సాక్ష్యాత్తు జిల్లా అధికారి మీడియాను కలవడానికి నాకు సమయం లేదు మీరు నా పిఏతో సమాచారం తీసుకోండి అని పంచా యతీరాజ్ శాఖ ఇంజనీర్ భాగ్యరాజ్ అంటున్నారు. కార్యాలయానికి వచ్చే ఏ మీడియా వారినైనా తన వద్దకు పంపవద్దని సిబ్బందికి కఠిన ఆంక్షలు జారీ చేశారు. తన మాట మీరు మీడియా వారిని లోపలికి పంపితే తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని సిబ్బందిని బెదిరించారు.

24 నుంచి అనంతకు వందేభారత్ రైలు సేవలు

- సువర్ణదశ అన్న బిజెపి నేత కనంపల్లి చిరంజీవిరెడ్డి

అనంతపురం సిటీ, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

అనంతపురం నగర వాసులకు ఈ నెల 24 నుంచి వందేభారత్ రైలు అందుబాటులోకి రానుందని బిజెపి అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ కనంపల్లి చిరంజీవిరెడ్డి పేర్కొన్నారు. సికింద్రాబాద్ నుంచి యశ్వ ంతపూర్‌కు 24 నుంచి తిరగనున్న వందేభారత్ రైలు గురువారం అనం తపురం మీదుగా ట్రయల్‌రన్ నిర్వహించారు. అనంతపురం రైల్వే స్టేషన్ కుబిజెపి నేతలు చేరుకుని భారత్ మాతాకి జై అనే నినాదాలు చేశారు. నరేంద్రమోదీ నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు, బిజెవైఎం జిల్లా అధ్య క్షులు అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా బిజెపి పార్లమె ంట్ కన్వీనర్ కనంపల్లి చిరంజీవిరెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఇతోధిక సాయం అందిస్తో ందన్నారు. వందేభారత్ రైలును అనం తపురంకి మీదుగా నడపాలని 2022 లో తాను కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ను కలిసి వినతిపత్రం అందించడం జరిగిం´న్నారు. వందేభారత్ రైలును ఈ ప్రాంతం మీదుగా నడపడం వల్ల మూడు రాష్ట్రాలకు ఆరు పార్లమెంట్‌లకు సౌకర్యవంతంగా ఉంటుందని వివరించగా సాను కూలంగా స్పందించారని పేర్కొన్నారు. వందేభారత్ అంటే వందరైళ్లను ఒకేసారి ప్రారంభిం చడమేనని, ఇదొక సువర్ణదశ అని పేర్కొ న్నారు. ఈ రైలులో ప్రయా ణి కులకు అత్యాధునిక సౌకర్యాలు, సురక్షి తమైన ప్రయాణం అందు బాటు లోకి వస్తోందన్నారు. ఆజాదిక అమృత్ మహో త్స వాలలో వందే భారత్ రైలు ప్రారంభం తోపాటు మహిళా బిల్లు అమలు రావడం గొప్ప విషయమన్నారు. మహిళా బిల్లు వల్ల నేషనల్ డిఫెన్స్ అకాడ మిలో సైతం మహిళలకు అత్యాధునిక ప్రాధా న్యత చేకూరు తుందన్నారు. ప్రపంచంలోనే శక్తివంతమైన నేత ప్రధాని నరేం ద్రమోదీ అని, ప్రపంచంలోని 76 శాతం పైగా ప్రజల మన్ననలు నరేం ద్రమోదీ పొందు తున్నారన్నారు. 2024 ఎన్నికల్లో కూడా మరోమారు ప్రజ లకు నరేంద్ర మోదీ నాయక త్వాన్ని కోరుకుంటున్నారని ఆయన స్పష్టం చేశారు. ఏపిప్ర జలు కూడా అండగానిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బిజెపి నేతలు వెంకటేశ్వర్‌రెడ్డి, కిరణ్‌గౌడ్, సూర్య, లక్ష్మిదేవి, విశ్వేశ్వర్‌రెడ్డి, మల్లేశ్వ రి, సుమతి, రూప, చంద్రకళ, విశాలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వందేభారత్ రైలు వద్ద బిజెపి నేత చిరంజివిరెడ్డి

..ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడుదాం

- స్వర్ణోత్సవ సంబరాల ప్రసార జాత సందర్భంగా యుటిఎఫ్

- అనంతపురంలో ఘనంగా ప్రారంభమైన యుటిఎఫ్ స్వర్ణోత్సవ సంబరాల ప్రచార జాత

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకుందాం, ప్రభుత్వ పెన్షన్‌నిరక్షిం చుకుం దాం అనే నినాదంతో ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేష న్ ఇప్పటికీ స్థాపించి 50 సంవత్సరాలు పూర్తయిందని, ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగాజాతాలు ప్రారంభం అయ్యాయని తెలిపారు. ప్రభుత్వ విద్యా రంగా న్ని కాపాడుకోవాల్సిన బాధ్యతను కర్తవ్యాన్ని ఉపాధ్యాయులు తీసుకోవా లని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు కోరారు. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ స్థాపించి 50 సంవత్స రాలైన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాలని కలుపుతూ శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురం నుంచి ఒక జాత, సత్యసాయి జిల్లా హిందూపురం నుంచి మరోజాత ప్రారంభమై ంద న్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెం కటేశ్వర్లు మాట్లాడు తూ. . 1974 ఆగస్టు 10 సమైక్యాంధ్ర కోసం, విచ్ఛిన్నకర ఉద్యమాలకు వయతి రేకంగా అవినీతికి వ్యతిరేకంగా ప్రజలందరికీ విద్య అందాలనే లక్ష్యంతో స్థాపించిన ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆ లక్ష సాధన దిశలో ఎంతో మంది అమరులయ్యారని, చెన్నుపాటి లక్ష్మయ్య, అప్పారి వెంక టస్వామి, దాచురి రామిరెడ్డి, మైనేని, గంగిశెట్టి పోలిశెట్టి, వత్స వాయి లాంటి ఎందరో మహోన్నతులు నిర్మించిన ఈ సంఘం నేడు ఉపాధ్యాయుల ఉద్య మాలకు దిక్సూచిగా నిలబడిందని తెలియజేశారు. యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్య క్షులు కె.సురేష్‌కుమార్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయ ఉద్యమం కోసం యుటి ఎఫ్ పని చేయడం కాదు.. విద్యా ర్థుల యొక్క నాణ్యమైన విద్య అందించే దాని కోసం నిరంతరం ఉపాధ్యా యులు కృషి చేసే దాని కోసం పని చేస్తున్నామని, ఉపా ధ్యాయులు విద్యార్థులకు నాణ్య మైన విద్య అందించే దాని కోసం ఓరియెంటేషన్ తరగతులు, 10వ తరగతి మోడల్ టెస్ట్ పేపర్స్ లాంటివి కూడా ప్రచురి స్తూ ఇవాళ రాష్ట్ర వ్యా ప్తంగా విద్య అబి . మానులను, విద్యార్థుల అభిమానాన్ని యుటిఎఫ్ పొం దుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రారంభంలో హిందూపురం సీని యర్ నాయకులు వెంకటేశ్వ రరావు జెండా ఆవిష్కరణ చేశారు. తదుపరి ప్రచార జాత ప్రారంభ సూచికగా బెలూన్లను, తారా జువ్వలను, పావురాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వి.కోటేశ్వరప్ప, జిల్లా అధ్యక్షులు సి.లింగ మయ్య, ప్రధాన కార్యదర్శి వి.గోవిందరాజులు, గౌరవా ధ్యక్షులు యస్.వి.వి. రమణయ్య, సహాఅధ్యక్షులు రామప్పచౌదరి, సరళ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగేంద్ర, కోశాధికారి రాఘవేంద్ర, జిల్లా కార్య దర్శిలు ప్రమీళ అర్జున, రాముడు, రాష్ట్ర కౌన్సిలర్ సూర్యనారాయణ, ఆడిట్ కమిటీ మెంబర్ సుబ్బ రాయుడు, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు పాల్గొన్నారు.

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న యుటిఎఫ్ నేతలు

ఆరోగ్యాంధ్రప్రదేశ్ సీఎం జగన్ సంకల్పం - నగర మేయర్ మహ్మద్ వసీం

అనంతపురం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గామార్చడమే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సం కల్పమని అందులోభాగగానే ప్రజల ముంగిటకే వైద్యాన్ని అందించే వ్యవ స్థను తీసుకు వచ్చారని నగర మేయర్ మహ్మద్ వసీం పేర్కొన్నారు. నగరం లోని 48, 50వ డివిజన్ల పరిధిలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేకార్యక్రమంలో నగర మేయర్ మహ్మద్ వసీం పాల్గొన్నారు. ఈ సం దర్భంగా డివిజన్ పరిధిలో జరుగుతున్న ఇంటింటికీ ప్రజా ఆరోగ్య సంరక్షణ కోసం ఏర్పాటు చేసిన పలు ప్రశ్నావళిలను ప్రజల నుంచి అడిగి తెలుసుకునే ప్రక్రియను పరిశీలించారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. దేశంలో ఏక్కడా లేని ప్రజా ఆరోగ్య వ్యవస్థను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకువచ్చారని, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరి ఆరోగ్యం గురించి వాకబు చేసి,మ ఉందస్తుగానే వారి ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. అవసరమైన వారికి వైద్య పరీక్షల తర్వాత అవసమైతే ఆరోగ్యశ్రీ రిఫరల్ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు కూడా అందిస్తారని పేర్కొన్నారు. నగర ప్రజలు ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆడిషనల్ కమిషనర్ రమ ణారెడ్డి, కార్పోరేటర్లు శేఖర్ బాబు, శ్రీనివాసులు, కమల్‌భూ షణ్, ఎంహెచ్ఓ గంగాధర్‌రెడ్డి, సచివాలయ ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైద్య పరీక్షలను పరిశీలిస్తున్న దృశ్యాలు

శ్రీవాణి డిగ్రీ కళాశాలలో వినాయక ఉత్సవాలు

అనంతపురం,

సెప్టెంబర్ 21 ప్రభాతవార్త బ్యూరో

శ్రీవాణి డిగ్రీ, పిజి కళాశాలలో సీఈఓ సుధా కర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.వనజ ఆసుమ తితో వినాయక చవితి సందర్భంగా విశేష పూ జలు చేసి ఘనంగా ఉత్సవాలు నిర్వహిస్తు న్న ట్లు కళాశాల వార్డెన్ పిట్ల నందకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మా ట్లాడుతూ.. కళాశాల వార్డెన్ అయినటువంటి పి ట్లా నందకుమార్‌రెడ్డి హాస్టల్‌లో ఉంటున్న విద్యార్థులకు తమ నేర్చుకున్నటువంటి గ్రామీణ స్థాయి కళా సంప్రదాయం అయినటు వంటి చెక్కభజన తమకు నేర్పించడం ఎంతో ఆనందాన్ని ఇస్తుందన్నారు. సామాజిక కార్యక్రమంలో భాగంగా ఆయన తల్లి తండ్రి లేనటువంటి పేద విద్యార్థులకు తనవంతు ఇప్పటివరకు 49 మంది విద్యార్థిని, విద్యార్థులకు వారి చదువు లకు ఆర్థిక సాయం చేయడం అభినందనీయమన్నారు. వార్డెన్ అనే హోదాను పక్కపెట్టి తమలో ఒక వ్యక్తిగా కలిసిపోతూ తన ఆలోచనలను మాతో పం చుకోవడం ఆయనలో ఉన్న గొప్పతనం అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో డిగ్రీ కళాశాల విద్యార్థులు హర్షవర్ధన్, శ్రావన్‌కుమార్‌రెడ్డి, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాలను నిర్వహిస్తున్న దృశ్యం

సీఎం జగన్ స్ఫూర్తితో మహిళా బిల్లు

అనంతపురం న్యూటౌన్,

సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

నామినేటెడ్ పదవుల్లోనూ వివిధ కార్పోరేషన్లకు మున్సిపాలిటీలకు కార్పోరే షన్ల చైర్మన్లు జిల్లా పరిషత్ చైర్మన్ మొదలగు పోస్టులలోను 50 శాతం ఇస్తామని చెప్పి 60 శాతం ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మో హన్‌రెడ్డికే చెల్లుతుందని ఆమె తెలిపారు. అందులోనే కాకుండా కాంటాక్ట్, వివిధ రంగాలలో మహిళలకు ప్రాధాన్యత ఇచ్చిన ఘనత ముఖ్య మం త్రికి దక్కుతుందని ఆమె తెలిపారు. జిల్లా గ్రంథా లయ సంస్థ చైర్మన్ డైరెక్టర్లు మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తీసుకున్న నిర్ణయం నేడు దేశానికే ఆదర్శంగా నిలిచిం దని అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎల్ఎం. ఉమామో హన్‌రెడ్డి తెలియజేశారు. ఈ మేరకు విలేకరుల సమావే శంలో మాట్లాడు తూ.. పార్లమె ంట్‌లో మహిళలకు 33 శాతం రిజర్వే షన్ కల్పిస్తూ ప్రవేశ పెట్టిన బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో ఎఎల్ఎం ఉమా మోహ న్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్ద తు ఇవ్వడాన్ని రాష్ట్రంలోని ఆడప డుచులందరూ గర్విస్తున్నారని అన్నారు. ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్తయ అంశం మహిళా సాధజకారత అని గత నాలుగు ఏళ్లుగా సంక్షేమ పథకాలు సమాన ప్రాతినిధ్యం ద్వారా మహిళా సాధికారత సాధించిన ఏకైక రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ చరిత్రలో నిలుస్తుందని ఎల్ఎం ఉమామోహన్‌రెడ్డి తెలిపారు.

ఎల్ఎం.ఉమా మోహన్‌రెడ్డి

చికిత్స పొందుతున్న రాచానపల్లి సర్పంచు అంజి యాదవ్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే

అనంతపురం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురంలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అనంతపురంరూరల్ మండలం రాచానపల్లి సర్పంచు అంజి యాదవ్‌ను ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకా ష్‌రెడ్డి గురువారం పరామర్శించి, ధైర్యం చెప్పారు. దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు. ప్రజాదరణ చూసి ఓర్వలే కనే రాచానపల్లి సర్పంచు బండా అంజి యాదవ్‌పై దాడి జరిగిందని వైఎస్ ఆర్‌సిపి నాయకులు పేర్నొఆ్నరు. బుధవారం రాత్రి వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి ఆదేశాల మేరకు పంచాయితీ పరిధిలో సర్పం చు అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారన్నారు. జగనన్న సంక్షేమ పథకాలు ఇంటింటికీ తీసుకెళ్తున్నారన్నారు. ఏ చిన్న సమస్య వచ్చినా నేనున్నానంటూ అంజియాదవ్ ముందుటున్నారన్నా రు. ఆయన చొరవతోనే పంచాయితీ పరిధిలో దాదాపు 600 మందికి ఇళ్లు వచ్చాయని, అదే స్థాయిలో ఇళ్ల పట్టా లు కూడా మంజూర య్యాయని గుర్తు చేశారు. ప్రజల్లో మంచి పేరు వస్తుం డడం జీర్ణించు కోలేని టిడిపి మండల కన్వీనర్ జింకా సూర్య నారాయణ సహకారంతో సర్పంచుపై దాడి చేశారని మండి పడ్డారు.

సర్పంచుతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి

22వ మంది నాటకోత్సవ పోటీలకు ఎంపికైన ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాల విద్యార్థులు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

స్థానిక ఎస్ఎస్ బిఎన్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన ఇంకెన్నాళ్ల/ అన్న నాటిక నంది నాటకోత్సవాలలో తుది పోటీకి ఎంపికైనదని కళాశాల ప్రిన్సిపాల్ డా.సి.ప్రభాకర్‌రాజుఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కళా శాల ప్రిన్సిపాల్, సెక్రెటరీ డా.కె.నిర్మలమ్మ, జిసి కమిటీ సభ్యులు ఎ.ఎర్రి స్వామి, డా.ఎం.రవీంద్ర, కళాశాల వైస్ ప్రిన్సి పాల్ కె.దేవకిమణి, నాటక కోఆర్డినేటర్ ఎన్ఎస్ఎస్ పిఓ రమాదేవి, రచయిత డైరెక్టర్ ఆముదాల సుబ్ర హ్మణ్యం, కళాకారులను ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు.

విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

సీఎం జగన్ స్ఫూర్తితో మహిళా బిల్లు

అనంతపురం న్యూటౌన్,

సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

నామినేటెడ్ పదవుల్లోనూ వివిధ కార్పోరేషన్లకు మున్సిపాలిటీలకు కార్పోరే షన్ల చైర్మన్లు జిల్లా పరిషత్ చైర్మన్ మొదలగు పోస్టులలోను 50 శాతం ఇస్తామని చెప్పి 60 శాతం ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మో హన్‌రెడ్డికే చెల్లుతుందని ఆమె తెలిపారు. అందులోనే కాకుండా కాంటాక్ట్, వివిధ రంగాలలో మహిళలకు ప్రాధాన్యత ఇచ్చిన ఘనత ముఖ్య మం త్రికి దక్కుతుందని ఆమె తెలిపారు. జిల్లా గ్రంథా లయ సంస్థ చైర్మన్ డైరెక్టర్లు మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తీసుకున్న నిర్ణయం నేడు దేశానికే ఆదర్శంగా నిలిచిం దని అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎల్ఎం. ఉమామో హన్‌రెడ్డి తెలియజేశారు. ఈ మేరకు విలేకరుల సమావే శంలో మాట్లాడు తూ.. పార్లమె ంట్‌లో మహిళలకు 33 శాతం రిజర్వే షన్ కల్పిస్తూ ప్రవేశ పెట్టిన బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో ఎఎల్ఎం ఉమా మోహ న్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్ద తు ఇవ్వడాన్ని రాష్ట్రంలోని ఆడప డుచులందరూ గర్విస్తున్నారని అన్నారు. ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్తయ అంశం మహిళా సాధజకారత అని గత నాలుగు ఏళ్లుగా సంక్షేమ పథకాలు సమాన ప్రాతినిధ్యం ద్వారా మహిళా సాధికారత సాధించిన ఏకైక రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ చరిత్రలో నిలుస్తుందని ఎల్ఎం ఉమామోహన్‌రెడ్డి తెలిపారు.

ఎల్ఎం.ఉమా మోహన్‌రెడ్డి

జైలులో చంద్రబాబుకు ప్రాణహాని

- హౌస్ అరెస్టు రిమాండ్ కల్పించాలి

- నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీ

శింగనమల,

సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

టిడిపి అధినేత, మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయు డుని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపిన రాజమండ్రి జైలులో సౌకర్యాలు సరిగా లేవని ఆయనకు ప్రాణహాని ఉందని ఆమె పేర్కొన్నారు. గురువారం ఆమె పత్రికా ప్రకటన విడుదల చేస్తూ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఎటువంటి సాక్షాధారాలు లేవని, ఆయనకు జైలులో భద్రత కల్పిం చడం లేదని, దోమలు విపరీతంగా కుడుతున్నా అధికారులు పట్టించు కోవడం లేదన్నారు. ఇదే జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న గంజేటి వెంకట సత్యనారాయణ డెంగ్యూ భారిన పడి మరణించారని, ఇప్పటికైనా రాష్ట్రప్రభుత్వం స్పందించి హౌస్ అరెస్టుకు రిమాండ్ కల్పించాలని, చంద్రబాబుకు జైలులో ఏం జరిగినా ప్రభుత్వానిదే బాధ్యత అన్నారు.

బండారు శ్రావణిశ్రీ

అలరించిన నాటకాలు

నారాయణస్వామి జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న మేయర్, డిప్యూటి మేయర్లు

అనంతపురం ఓల్డ్‌టౌన్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

లలిత కళాపరిషత్ మాజీ కార్యదర్శి గాజుల నారాయణస్వామి 71వ జయంతి సందర్భంగా లలిత కళాపరిషత్‌లో నిర్వహించిన శ్రీకృష్ణరా యబా రం, సత్యహరిశ్చంద్ర నాటకాలు ఆహుతులను ఎంతగానో అలరించాయి. లలిత కళాపరిషత్ అధ్యక్షులు గాజుల వెంకటసుబ్బయ్య అధ్యక్షతన నిర్వహిం చిన జయంతి ఉత్సవాల్లో అనంతపురం మేయర్ మహమ్మద్‌వసీంనలీం, డిప్యూటి మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయభాస్కర్‌రెడ్డిలు ముఖ్యఅతిథులుగా హాజరై నారాయణస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ నాటకరంగానికి గాజుల నారాయణస్వామి విశేష కృషి చేశారని లలిత కళాపరిషత్ అభివృది ్ధలో కీలకంగా పనిచేశారని పేర్కొన్నారు. అనంతరం లలిత కళాపరిషత్ కార్య దర్శి పద్మజా మాట్లాడుతూ కళాకారుల అభివృద్ధి కోసం నార